# క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption


హైదరాబాద్
14-4-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక:27

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి కొత్త తలనొప్పి ప్రారంభం అయింది. పటాన్ చెరు నియోజకవర్గం విషయంలో సరికొత్త లొల్లి ప్రారంభం అయింది. దీనికి ఆద్యం పోశారు మంత్రి దామోదర రాజనర్సింహ. ఏకపక్షంగా నియోజకవర్గ అభ్యర్థిని ప్రకటించడం సరికొత్త వివాదానికి దారి తీసింది. ఈరోజు మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారం సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కాటా శ్రీనివాస్ గౌడ్ అని ప్రకటించడం ప్రకంపనలు రేపుతోంది.

# కాంగ్రెస్‌లో పటాన్ చెరు చిచ్చు!



## గులాబీ పార్టీ వైపు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి చూపు

## కాంగ్రెస్ వైపు వచ్చినట్టే వచ్చి తిరిగి మాతృ పార్టీ వైపు

**వచ్చే ఎన్నికల్లో శ్రీనివాస్ గౌడ్ అభ్యర్థి అంటూ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రకటన**

**తీవ్ర ఆవేదనలో నీలం మధు వర్గం**

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:

అసలే అగ్గి మీద గుగ్గిలం గా ఉన్న మహిపాల్ రెడ్డి కి పూర్తి స్వేచ్ఛ ఇచ్చినట్లు అయింది. ఎందుకంటే ఆయన తిరిగి గులాబీ పార్టీలో చేరిపోతారు అన్న ప్రచారం పొలిటికల్ వర్గాల్లో ఉంది. సరిగ్గా ఇదే సమయంలో మహిపాల్ రెడ్డి ని వదులుకుంటున్నట్లు ఏకంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ సంకేతాలు పంపారు.

- మిగతా 2వ పేజీలో

# గులాబీ గూటిలో వారసత్వ పోరు!





## పాత టీఆర్ఎస్ కోసం గట్టి పోటీ

## పాదయాత్రలతో ప్రజలకు దగ్గరయ్యే వ్యూహం

## తెలంగాణలో అన్నా చెల్లెళ్ల వార్

తెలంగాణలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. ముఖ్యంగా కెసిఆర్ వారసత్వం విషయంలో కుమారుడు కేటీఆర్ వర్సెస్ కుమార్తె కవిత అన్నట్టు పరిస్థితి మారింది. ఒకప్పుడు తండ్రి అడుగుజాడల్లో నడిచిన ఈ ఇద్దరు ఇప్పుడు.. వారసత్వం కోసం గట్టిగానే ప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యంగా టీఆర్ఎస్ అనే బ్రాండ్ కోసం పోటీ పడుతున్నారు. పోటా పోటీగా పాదయాత్రలు కూడా చేయబోతున్నారు. దీంతో తెలంగాణలో పొలిటికల్ హిట్ నెలకొంది.

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:

టిఆర్ఎస్ పునరుద్ధరణ.. టిఆర్ఎస్ చుట్టూ తెలంగాణ రాజకీయం నడుస్తోంది. భారత రాష్ట్ర సమితిగా పేరు మార్చిన తరువాతే పార్టీ గ్రాఫ్ అమౌంట్ పడిపోయింది. తెలంగాణ అస్తిత్వాన్ని కోల్పోయామని గులాబీ పార్టీ శ్రేణులు బలంగా భావిస్తున్నాయి. దీనిపైనే తాజాగా కే

- మిగతా 2వ పేజీలో

# 50 శాతం సీట్ల పెంపు..

- మోదీ రాజకీయ కుట్ర
- దక్షిణాది రాష్ట్రాలను దెబ్బతీసే ప్రయత్నం
- పెంచే ఎంపీ సీట్లలో సగం సీట్లను అధిక
- ఆదాయాన్నిచ్చే రాష్ట్రాలకు కేటాయించాలి
- మిగిలిన సగం సీట్లను ప్రోరేటాలో
- దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఇవ్వాలి
- లేదంటే దక్షిణాదితోపాటు చిన్న రాష్ట్రాలనూ
- కలుపుకొంటాం.. ఐక్య పోరాటం చేస్తాం
- బిల్లు ఎలా ఆమోదం పొందుతుందో చూస్తాం
- మహిళా బిల్లుకు కాంగ్రెస్ వ్యతిరేకం కాదు
- దీనికి డీలిమిటేషనను కలపడం రాజకీయ కుట్ర
- మోదీ సర్కారుపై సీఎం రేవంతరెడ్డి ఫైర్

డీలిమిటేషనలో భాగంగా రాష్ట్రాల వారీగా 50 శాతం ఎంపీ సీట్లు పెంచాలన్న మోదీ సర్కారు ప్రతిపాదన..

2లో



# హోర్ముజ్ క్లోజ్

- జలసంధి బయట అమెరికా దిగ్బంధం
- లోపల దిగ్బంధం విధించిన ఇరాన్
- ఇరాన్ పోర్టులకు వెళ్లే, వచ్చే నౌకలను
- అడ్డుకునేందుకు అమెరికా ఏర్పాట్లు
- జలసంధి దాటి వచ్చేఇరాన నౌకలను
- వస్తే పేల్చేస్తామని ట్రంప్ హెచ్చరిక
- తమ జోలికి వస్తే గల్ఫ్ దేశాల్లో
- పోర్టులకు రక్షణ లేనట్టేన్న ఐఆర్‌జీసీ

ప్రపంచ చమురు వాణిజ్యంలో కీలకమైన హోర్ముజ్ జలసంధి పూర్తిగా దిగ్బంధంలోకి వెళ్లిపోయింది. గల్ఫ్ దేశాల పోర్టులకు రాకపోకలు సాగించే నౌకలను ఇరాన్ ఇప్పటికే నిలిపివేయగా... ఇప్పుడు ఇరాన్ పోర్టులకు రాకపోకలు సాగించే నౌకలను అడ్డగింతకు అమెరికా ఏర్పాట్లు చేసింది.


3లో

# కెసిఆర్ పై గురిపెట్టిన సీతక్క!

- అవినీతి ఆరోపణలపై లీగల్ నోటీసులు
- 48 గంటలపాటు డెడ్ లైన్
- బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్
- తెలంగాణ రాజకీయాల్లో పొలిటికల్ హీట్



3లో



# జీవన్ రెడ్డి ఇమేజ్ క్లోజ్?

- బీఆర్ఎస్ లో చేరికతో తెరవెనుకకే పరిమితం?
- సొంత ఇమేజ్ కోల్పోయిన పలువురు నేతలు
- ఆలె నరేంద్ర నుంచి ఈటల రాజేందర్ దాకా అంతే
- గులాబీ నీడన మసకబారిన డీఎస్ రాజకీయ జీవితం
- పొన్నాల లక్ష్మయ్య ఎక్కడికీ వెళ్లలేని పరిస్థితి
- గౌరవించే కాంగ్రెస్ ను వీడి తప్పుచేసిన జీవన్ రెడ్డి?





దశాబ్దాలపాటు కాంగ్రెస్ లో కొనసాగి.. రిటైర్మెంట్ దశలో బీఆర్ఎస్ లో చేరిన సీనియర్ నేత టి.జీవన్ రెడ్డి నిర్ణయంపై ప్రతికూల అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కాంగ్రెస్ ను వీడి జీవన్ రెడ్డి తప్పు చేశారని అంటున్నవారే ఎక్కువ ఉన్నారు. గతంలో కేసీఆర్ పంచన చేరిన వారంతా తమకున్న సొంత ఇమేజ్ ను కోల్పోయారని, ఇప్పుడు జీవన్ రెడ్డి పరిస్థితి కూడా అంతే అవుతుందని అంటున్నారు.

జగిత్యాలలో తనను ఎమ్మెల్యేగా ఓడించిన వ్యక్తిని తీసుకొచ్చి తన పక్కన కూర్చోబెడతారా?

# అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు

- వికలాంగులకు ట్రై సైకిళ్లు
- మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ
- ఫోన్‌ల కొనుగోళ్లలో అక్రమాలు లేవన్న తుమ్మల

ఖమ్మం,ఏప్రిల్ 13(ఆర్ఎన్ఎ): సంక్షేమ పథకాల అమలు, మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా ముందడుగు వేసింది.



2లో

# భూ పరిపాలనకు కొత్త దిక్సూచి భూభారతి

## చరిత్రాత్మక చట్టానికి నేటితో ఏడాది పూర్తి

- ఏడాదిలో 5కోట్లకు పైగా భూభారతి పోర్టల్ సందర్శన
- 70 లక్షల మంది పోర్టల్ ద్వారా లాగిన్
- 3.80లక్షలమందికిపాస్‌బుక్‌లజారీ
- పాతసర్వే పద్ధతులకు స్వస్తి– రోవర్లతో సర్వే
- ప్రతి సర్వే నెంబర్‌కు భూధార్
- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



3లో

# 50 శాతం సీట్ల పెంపు..

ఒక రాజకీయ కుట్ర అని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఈ ప్రతిపాదన అమలైతే ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య భారీ అంతరం ఏర్పడుతుందన్నారు. ఇది దక్షిణాది రాష్ట్రాలను దెబ్బతీసే ప్రయత్నమని పేర్కొన్నారు. ఇలా కాకుండా... రాష్ట్రాల వారీగా 50 శాతం చొప్పున పెరిగే మొత్తం 272 ఎంపీ సీట్లలో సగం సీట్లను జీఎస్‌డీపీలో మెరిట్ సాధించిన రాష్ట్రాలకు కేటాయించాలన్నారు. మిగిలిన సగం సీట్ల మేరకు ప్రోరేటా ప్రకారం అన్ని రాష్ట్రాల్లో సీట్ల సంఖ్యను పెంచాలని సూచించారు. ఈ మేరకు తాను హైబ్రీడ్ ప్రతిపాదనను కేంద్రం ముందు ఉంచుతున్నట్లు చెప్పారు. ఇలా చేస్తే దేశానికి ఆదాయాన్ని తెచ్చిపెడుతున్న రాష్ట్రాలను గౌరవించినట్లు అవుతుందన్నారు. ఈ మేరకు సోమవారం సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, ఎంపీలు చామల కిరణ్‌కుమార్ రెడ్డి, మల్లు రవి, రఘురాంరెడ్డి తదితరులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. మహిళా రిజర్వేషన్ల బిల్లుకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం కాదన్నారు. అయితే ఈ నెల 16 నుంచి జరిగే పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెడుతున్న మహిళా బిల్లులో నియోజకవర్గాల పునర్విభజననూ కలపడం రాజకీయ కుట్ర అని ఆరోపించారు. మహిళా రిజర్వేషన చట్టంలో '2026 జనాభా లెక్కల ప్రకారం' అనే నిబంధనను తొలగిస్తే.. ఉన్న సీట్ల ప్రకారం తక్షణమే మహిళలకు 33 శాతం రిజర్వేషన అమల్లోకి వస్తుందన్నారు. 2029లో లోక్‌సభ ఎన్నికలతోపాటు వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లను అమలు చేయవచ్చునన్నారు. ప్రస్తుతం ఉన్న లోక్‌సభ, అసెంబ్లీ సీట్ల ప్రాతిపదికన మహిళా రిజర్వేన సవరణ బిల్లును తీసుకువస్తే కాంగ్రెస్ పార్టీ సంపూర్ణంగా మద్దతిస్తుందని స్పష్టం చేశారు. కానీ, మోదీ ప్రభుత్వం వ్యూహాత్మకంగానే మహిళా రిజర్వేషన సవరణ బిల్లును, డీలిమిటేషనను ఒకటిగా చూపిస్తోందని తెలిపారు.

**మహిళలకు సాధికారత కాంగ్రెస్ వల్లే..**

దేశంలో పురుషులతో సమానంగా మహిళలకు ఓటు హక్కు కల్పించింది కాంగ్రెస్ పార్టీయేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అప్పటికి ప్రపంచంలోని చాలాదేశాల్లో మహిళలకు ఓటు హక్కు లేదని చెప్పారు. దేశ



ప్రధానిగా, రాష్ట్రపతిగా, లోక్‌సభ స్పీకర్‌గా, ముఖ్యమంత్రులుగా, గవర్నర్లుగా ఎన్నో రాజ్యాంగ బద్ధమైన పదవుల్లో మహిళలకు కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పించిందన్నారు. మహిళలైన ఇందిర, సోనియాల నాయకత్వంలో పనిచేసిన పార్టీ అన్నారు. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన కల్పించిందీ.. కాంగ్రెస్సేనన్నారు. చట్టసభల్లో మహిళా రిజర్వేషన బిల్లును కూడా సోనియాగాంధీ నాయకత్వంలో పార్లమెంటులో 2013లో ప్రవేశపెట్టిందీ కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. అయితే ఆ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందినా.. బీజేపీ సహకరించకపోవడంతో లోక్‌సభలో ఆమోదం పొందలేదని తెలిపారు. దానిని పదేళ్లపాటు పట్టించుకోని మోదీ.. 2023లో తెరపైకి తెచ్చారని, అయినా కాంగ్రెస్ పార్టీ సంపూర్ణంగా మద్దతిచ్చిందని గుర్తు చేశారు.

**50 శాతంతో పెరగనున్న అంతరం**

50 శాతం చొప్పున లోక్‌సభ సీట్ల పెంపు ప్రతిపాదన అమలైతే ఉత్తర, దక్షిణాది రాష్ట్రాల మధ్య భారీ అంతరం ఏర్పడుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. "పుదుచ్చేరితో కలుపుకొని మొత్తం దక్షిణాది రాష్ట్రాల్లో ప్రస్తుతం 130 సీట్లు ఉండగా.. ఉత్తరాది రాష్ట్రాల్లో 413 సీట్లు ఉన్నాయి. ప్రస్తుత అంతరం 283 ఉంది. 50 శాతం పెంపు ప్రతిపాదన అమలుతో దక్షిణాది సీట్ల సంఖ్య 195కు ఉత్తరాది సీట్ల సంఖ్య 621కి చేరుకుంటుంది. అప్పుడు అంతరం 426కు పెరుగుతుంది" అని వివరించారు. దక్షిణాది రాష్ట్రాలను ద్వితీయ శ్రేణి రాష్ట్రాలుగా మార్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ సమస్య ఢిల్లీ, పంజాబ్‌కు, పలు చిన్న రాష్ట్రాలకూ ఎదురు కాబోతోందని, ఆయా రాష్ట్రాలు రాజకీయంగా మనుగడ కోల్పోతాయని తెలిపారు. ఇది వివక్షకు దారి తీస్తుందనిన్నారు. వాస్తవానికి దక్షణాది రాష్ట్రాలు దేశానికి ఆర్థిక రాజధానులుగా ఉన్నాయని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు 50 శాతం దాటొద్దంటూ రూలింగ్ ఇచ్చిన సుప్రీంకోర్టు.. మిగిలిన 50 శాతానికి మెరిట్‌ను ప్రాంతిపదికగా తీసుకోవాలని చెప్పిందని గుర్తు చేశారు. అదే సూత్రాన్ని డీలిమిటేషనకూ అమలు చేయాలన్నారు. దేశ జీడీపీలో నాలుగు దక్షిణాది రాష్ట్రాల వాటా 53 శాతంగా ఉందని, దేశానికి ఆదాయాన్ని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పిస్తున్న రాష్ట్రాలను ఎలా శిక్షిస్తారని ప్రశ్నించారు. అఖిలపక్ష సమావేశం నిర్వహించి సంప్రదింపులు చేపట్టాలని, ఆ అభిప్రాయాలను 2027 బడ్జెట్ సమావేశాల్లో చర్చకు పెట్టి నిర్ణయం తీసుకోవాలని అన్నారు. అంతే తప్ప హడావుడిగా, మహిళా రిజర్వేషన బిల్లును అడ్డుపెట్టుకుని ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య అంతరం పెంచవద్దని హితవు పలికారు. తమ ఎంపీలు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని, ఇప్పుడు పునర్విభజనపై కూడా పోరాడతారని తెలిపారు. దక్షణాది రాష్ట్రాలతో పాటు చిన్న రాష్ట్రాలను కూడా ఐక్యం చేస్తామని, పార్లమెంట్‌లో ఈ బిల్లును ఎలా ఆమోదిస్తారో చూస్తామని అన్నారు.

# కాంగ్రెస్‌లో పటాన్ చెరు చిచ్చు!

(మొదటి పేజీ తరువాయి)

**కాంగ్రెస్ లో ఫిరాయించిన ఎమ్మెల్యే ..** మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పటాన్ చెరు నియోజకవర్గం నుంచి గులాబీ పార్టీ తరఫున మహిపాల్ రెడ్డి గెలిచారు. కాటా శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. అయితే గత పదిహేళ్లుగా బి ఆర్ఎస్ హయాంలో కాటా శ్రీనివాస్ గౌడ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులను టార్గెట్ చేసుకున్నారు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచింది. దీంతో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఊపిరి పీల్చుకున్నాయి. అయితే కారు పార్టీ నుంచి గెలిచిన మహిపాల్ రెడ్డి అనూహ్యంగా కాంగ్రెస్ గూటికి వచ్చారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు మహిపాల్ రెడ్డి చరితను బహిరంగంగానే వ్యతిరేకించారు. తమ మీద కేసులు పెట్టి జైలుకు పంపించిన మహిపాల్ రెడ్డి ని ఎలా పార్టీలో చేర్చుకుంటారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే మహిపాల్ రెడ్డి చేరికతో కాంగ్రెస్ పార్టీలో మూడు ముక్కలాట ప్రారంభం అయ్యింది. ఎమ్మెల్యే అభ్యర్థిగా కాటా శ్రీనివాస్ గౌడ్ పోటీ చేయగా ఎంపీ అభ్యర్థిగా నీలం మధు పోటీ చేసి ఓడిపోయారు. ఇప్పుడు మహిపాల్ రెడ్డి చేరికతో అటు శ్రీనివాస్ గౌడ్ తో పాటు నీలం మధు వర్గాలు డీలా పడ్డాయి.

**మనసు మార్చుకున్న మహిపాల్ రెడ్డి**

అయితే ఇప్పుడు పటాన్ చెరు నియోజకవర్గం విషయంలో రకరకాల చర్చ నడుస్తోంది. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పునరాలోచనలో పడ్డారని.. ఆయన కుటుంబ సభ్యుల ఒత్తిడి మేరకు తిరిగి గులాబీ పార్టీలో చేరిపోతారని ప్రచారం నడుస్తోంది. అందుకు తగ్గట్టుగానే మొన్నటి మున్సిపల్ ఎన్నికల్లో మహిపాల్ రెడ్డి తీరు అలానే ఉంది. తన కుటుంబ సభ్యులను గులాబీ పార్టీలో ఉంచి ఆ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు ఆయన ప్రయత్నించారన్న ఆరోపణలు ఉన్నాయి. కచ్చితంగా మహిపాల్ రెడ్డి గులాబీ పార్టీలో చేరిపోతారన్న సమాచారం కాంగ్రెస్ పార్టీకి ఉంది. ఈ తరుణంలో ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన నీలం మధు వర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిత్వం పై ఆశలు పెట్టుకుంది. అందుకు తగ్గట్టు పావులు కదిపింది.

**తొందరపడ్డ దామోదర్ రాజనర్సింహ**

ఇటీవల పటాన్ చేరు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ప్రకటించింది రాష్ట్ర ప్రభుత్వం. అయితే ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అభీష్టానికి వ్యతిరేకంగా మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని ప్రకటించింది ప్రభుత్వం. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రి దామోదర రాజనర్సింహ హాజరయ్యారు. కానీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి వర్గీయులు గైర్హాజరయ్యారు. దీంతో ఆయన గులాబీ పార్టీకి దగ్గర అయినట్లు అర్థమవుతుంది. దీంతో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పదవి కోసం ఆశలు పెట్టుకున్నారు రెండు వర్గాలు. ఒకవైపు శ్రీనివాస్ గౌడ్ తో పాటు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన నీలం మధు సైతం ఎమ్మెల్యే అభ్యర్థిగా తమను ఎంపిక చేస్తారని ఆశలు పెట్టుకున్నారు. కానీ మంత్రి దామోదర్ రాజనర్సింహ అనూహ్యంగా వచ్చే ఎన్నికల్లో శ్రీనివాస్ గౌడ్ పటాన్ చెరు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తారని అదే వేదిక నుంచి ప్రకటించారు. దీంతో ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన నీలం మధు వర్గీయులు తీవ్ర నిరాశలో కూరుకుపోయారు. కానీ ఆ ప్రకటన చేసిన దామోదర్ రాజనర్సింహ అక్కడినుంచి వెళ్లిపోయాక మరో మంత్రి గడ్డం వివేక్ ఈ సభకు హాజరయ్యారు. అయితే అప్పటికే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ ఘటనతో అయోమయానికి గురయ్యాయి. ఆ సమావేశం నుంచి నిరాశతో జారుకున్నాయి. మొత్తానికైతే కాంగ్రెస్ నాయకత్వం పటాన్ చెరు నియోజకవర్గం విషయంలో వ్యవహరించిన తీరు మాత్రం ఇప్పుడు తెలంగాణ పొలిటికల్ సర్కిల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఒకవైపు ఎమ్మెల్యే గులాబీ పార్టీ నుంచి వచ్చినట్టే వచ్చి జారుకున్నారు. ఇంకో నేత శ్రీనివాస్ గౌడ్ విషయంలో కాంగ్రెస్ ఒక నిర్ణయానికి వచ్చింది. దీనిని నిరసిస్తూ నీలం మధు వర్గం కాంగ్రెస్ పార్టీ పట్ల తీవ్ర ఆగ్రహంతో ఉంది. ఈ పరిణామాలు మాత్రం కాంగ్రెస్ పార్టీకి తీవ్ర ఇబ్బందులు తెచ్చి పెట్టేవే.

# అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని, అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు, వికలాంగులకు ట్రై సైకిళ్లు, మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ సందర్భంగా మంత్రి తుమ్మల కీలక వ్యాఖ్యలు చేశారు. అంగన్వాడీల సేవలు అమూల్యమని, రాజకీయాలకు అతీతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. 'అంగన్వాడీలకు రాజకీయాలతో పనిలేదు. పేద ప్రజలకు, చిన్నారులకు సేవ చేసే గొప్ప భాగ్యం మీకు దక్కింది. యూనియన్ల పేరుతో గొడవలు చేయడం వల్ల జీవితాలు బాగుపడవు, నిబద్ధతతో పనిచేస్తే మీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుంది' అని మంత్రి చెప్పారు. స్మార్ట్ ఫోన్ల కొనుగోలుపై జరుగుతున్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. నేరుగా కంపెనీ నుంచే అతి తక్కువ ధరకే ఫోన్లు కొనుగోలు చేశామని, పారదర్శకత కోసమే ఈ డిజిటల్ విప్లవాన్ని అంగన్వాడీల్లో ప్రవేశపెట్టామని స్పష్టం చేశారు. జిల్లావ్యాప్తంగా అంగన్వాడీలకు కొత్త భవనాల నిర్మాణం చేపడుతున్నామని, గతంలో తానే మంత్రిగా ఉన్నప్పుడు రెండుసార్లు జీతాలు పెంచిన విషయాన్ని ఆయన గుర్తుకు తెచ్చుకున్నారు. మంత్రి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన 'ఇందిరా మహిళా శక్తి సంబరాల'లో భాగంగా 500 మంది మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళా సంక్షేమంపై ప్రభుత్వం చేస్తున్న ఖర్చును మంత్రి వివరించారు. డ్వాక్రా మహిళల కోసం ఈ ఏడాది 23 వేల కోట్ల రూపాయల రుణాలను మంజూరు చేశామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ఇప్పటివరకు 10 వేల కోట్ల రూపాయల లబ్ది చేకూరిందని పేర్కొన్నారు. పేదలందరికీ సన్నబియ్యం అందించడం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం 14 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని, గత ప్రభుత్వ హయాంలో జరిగిన రేషన్ బియ్యం అక్రమాలకు అడ్డుకట్ట వేశామని చెప్పారు. ముఖ్యంగా మహిళలు తమ పిల్లల చదువుపై దృష్టి సారించాలని మంత్రి కోరారు. ఖమ్మం జిల్లాలో 3,000 మంది పిల్లలకు గురుకులాల్లో చదువుకునే అవకాశం ఉందని, ఒక్కో విద్యార్థిపై ప్రభుత్వం ఏడాదికి 1.50 లక్షల రూపాయలు ఖర్చు చేస్తోందని వెల్లడించారు. ఉన్నత విద్య చదివిస్తేనే కుటుంబాలు పేదరికం నుంచి బయటపడతాయని ఆయన వెల్లడించారు.

# జీవన్ రెడ్డి ఇమేజ్ క్లోజ్?

(మొదటి పేజీ తరువాయి)

అంటూ కాంగ్రెస్ పార్టీపై అలిగి బీఆర్ఎస్ లో చేరారు.. సీనియర్ నేత, మాజీమంత్రి టి.జీవన్ రెడ్డి. కానీ, ఈ నిర్ణయం సరైనదికాదన్న అభిప్రాయాలే ఎక్కువగా వినిపిస్తున్నాయి. మరో రెండున్నరేళ్లపాటు అధికారంలో ఉండే పార్టీని వీడి.. ప్రతిపక్ష పార్టీలో చేరడం ఇందుకు ఒక కారణమైతే.. సొంత ఇమేజ్ ఉన్న నేతలు బీఆర్ఎస్ లో చేరాక కనుమరుగైన ఉదంతాలు ఉండడం మరో కారణం. తెలంగాణ ఉద్యమ సమయంలో తనకంటూ సొంత పార్టీ పెట్టుకున్న ఆలె నరేంద్రను కేసీఆర్ తన పార్టీలోకి ఆహ్వానించి.. ఆ తరువాత ఆయనకు ప్రాధన్యం తగ్గించి, చివరికి ఆయన ఇమేజ్ మసకబారేలా చేశారు. చివరికి నరేంద్ర అవమానాలకు గురై అనారోగ్యంపాలై మృతి చెందారు. ఆ తరువాత తల్లి తెలంగాణ పార్టీ పెట్టి తెలంగాణ కోసం ఉద్యమించిన సినీ నటి విజయశాంతి కూడా కేసీఆర్ వ్యూహాలకు బలై రాజకీయంగా బాధితురాలిగా మారారు.

**ఈటల నుంచి పొన్నాల లక్మయ్య దాకా..**

ఈటల రాజేందర్ విషయమైతే ప్రపంచంలోని తెలుగు వారందరికీ తెలిసిన అంశమే. మంత్రిగా ఉన్న ఈటలకు సంబంధించి ఆస్తులను టార్గెట్ చేసుకొని మంతివర్గం నుంచి తప్పించి.. చివరికి అవమానకర రీతిలో బీఆర్ఎస్ నుంచి బయటకు వెళ్లేలా చేశారు. ఇక ప్రస్తత మంత్రులు జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వరరావు కూడా బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరినవారే. వీరిద్దరి విషయంలో కేసీఆర్ వ్యవహరించిన తీరు అందరికీ తెలిసిందే. వీరిని ఓడించిన ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ లో చేర్చుకుని నియోజకవర్గంలో వీరిని జీరోగా మార్చేయడంతో ఈ ఇద్దరూ తమ దారి వెతుక్కున్నారు. కానీ, ఇప్పుడు జగిత్యాలలో బీఆర్ఎస్ తరఫున గెలిచిన డాక్టర్ సంజయ్ ని కాంగ్రెస్ లో చేర్చుకున్నారన్న కారణంతో జీవన్ రెడ్డి.. గులాబీ గూటికి చేరుకున్నారు. సీనియర్ నేతగా ఉండి పార్టీ మారడం వెనుక కారణాలను జీవన్ రెడ్డి చెప్పినా.. డి.శ్రీనివాస్, పొన్నాల లక్మయ్య పరిస్థితి ఏమైందన్నదీ గుర్తుంచుకోవాలని పలువురు సూచిస్తున్నారు. జీవన్ రెడ్డి బీఆర్ఎస్ లో చేరడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలని అంటున్నారు. 'జూపల్లి. తుమ్మలకు కనీసం తమ నియోజకవర్గం పరిధిలోని వార్డు మెంబర్ అభ్యర్థిని ఎంపిక చేసుకునే అవకాశం కూడా ఇవ్వలేదని అన్నారు. మున్ముందు జీవన్ రెడ్డి పరిస్థితి కూడా ఇలాగే అవుతుందని చెప్పారు. కానీ, రేవంత్ రెడ్డి తీరు వల్లే తాను పార్టీ మారాల్సివచ్చిందని జీవన్ రెడ్డి చెప్పారు. దీంతో ఇద్దరికి మధ్య గ్యాప్ ఎక్కడ మొదలైంది? అనే ప్రశ్న తలెత్తుతోంది. జగిత్యాల నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను కాంగ్రెస్ లో చేర్చుకోవటం ద్వారా నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయాలన్నది సీఎం రేవంత్ ఆలోచన. సీనియర్ నేత జీవన్ రెడ్డి బలమైన నేత అయినప్పటికీ.. ప్రస్తుత ఎమ్మెల్యేను పార్టీ వైపు తిప్పుకోవటం ద్వారా ప్రత్యర్థి పార్టీని దెబ్బ కొట్టొచ్చన్నది రేవంత్ ఆలోచనగా చెబుతారు. అదే సమయంలో.. జీవన్ రెడ్డి తనకు గౌరవప్రదమైన పోస్టును ఆశించారు. అది రేవంత్ సర్కారులో రాకపోవటం ఆయనకు మరింత అసంత్రప్తికి కారణమైంది.

**సొంత టీమ్ ఏర్పాటు దిశగా ప్రయత్నాలు..**

రేవంత్ తన టీంను తయారు చేసుకునే ఆలోచనలో ఉన్నట్లు చెబుతారు. అదే సమయంలో తనతో కలిసేందుకు.. తనతో పొసగనట్లుగా ఉండే జీవన్ రెడ్డి లాంటి వారిని దగ్గరకు తీసుకునే కన్నా.. ప్రత్యామ్నాయ నాయకత్వాన్ని సిద్ధం చేసుకునే వ్యూహంలో ఉన్నారు. వెరసి.. ఇద్దరి మధ్య దూరం పెరగటమే కాదు.. ఇప్పుడు పార్టీకి దూరమయ్యే పరిస్థితి. సీనియర్లతోకలిసి పని చేసేందుకు సీఎం రేవంత్ సిద్ధమవుతున్నా.. ఆయన్ను తక్కువగా చూడటం.. కలిసి పని చేసే విషయంలో ఆసక్తి లేని నేతలకు దూరంగా ఉంటూ.. వారిస్థానంలో కొత్త వారిని.. బలమైన వారిని రీప్లేస్ చేసుకోవటం సీఎం రేవంత్ లో కనిపిస్తుంది.

# గులాబీ గూటిలో వారసత్వ పోరు!

టీఆర్ వ్యాఖ్యలు చేశారు. మనం మళ్లీ టిఆర్ఎస్ కావాలని కోరుకుంటున్నాం. పేరు మార్పు వల్లే ఓడిపోయాం అని ఆయన బాహాటంగానే ఒప్పుకున్నారు. పార్టీని మళ్ళీ తెలంగాణకే పరిమితం చేసి.. పోగొట్టుకున్న వైభవాన్ని వెతకాలని కేటీఆర్ వ్యూహరచన చేస్తున్నారు. తన నాయకత్వంలోనే టిఆర్ఎస్ రీయంట్రీ జరగాలని బలంగా కోరుకుంటున్నారు కేటీఆర్.

**టిఆర్ఎస్ పై కన్నేసిన ఇద్దరు నేతలు..**

మరోవైపు కవిత కూడా టిఆర్ఎస్ పై కన్నేసారు. టిఆర్ఎస్ పేరు ఇప్పుడు ఖాళీగా ఉంది.. ఎవరైనా వాడుకోవచ్చు అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు పొలిటికల్ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారాయి. పాత పేరుతో, కొత్త అజెండాతో ప్రజల్లోకి వెళ్ళేందుకు కవిత సిద్ధం అవుతున్నారు. తెలంగాణలో మహిళా సమాజాన్ని, తెలంగాణ సెంటిమెంటును తన వైపునకు తిప్పుకోవాలని చూస్తున్నారు కవిత. అయితే అందుకు టిఆర్ఎస్ అనే బ్రాండ్ తనకు ఆయుధంగా మారుతుందని భావిస్తున్నారు. అన్నకంటే ముందే ఆమె తన రాజకీయ భవిష్యత్తు కోసం ఈ పేరును వాడుకునే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.

**ఎత్తుకు పై ఎత్తులు..**

టిఆర్ఎస్ గా ఉన్న ఉద్యమ తెలంగాణ పార్టీ భారత రాష్ట్ర సమితిగా మారింది. ఒక జాతీయ పార్టీగా మాత్రమే అవతరించింది. కానీ అలా మారిన క్రమంలో గులాబీ పార్టీ ప్రజలకు దూరమైంది. తెలంగాణ ప్రజల గుండెల్లో మాత్రం కారు గుర్తు టిఆర్ఎస్ కె అంకితమైంది. అందుకే ఇప్పుడు టిఆర్ఎస్ అనేది ఒక పేరు కాదు.. ఒక రాజకీయ ఆస్తి అని.. ఈ ఆస్తిని దక్కించుకున్న వారే తెలంగాణలో కేసీఆర్ వారసుడిగా చలామణి అయ్యే అవకాశం ఉంది. అందుకే ఆ అన్నా చెల్లెలు ఇద్దరూ ఆ పేరు చుట్టూ తమ రాజకీయ ఎత్తుగడలు వేస్తున్నారు. ఎవరికి వారే తాము అసలైన తెలంగాణ వాదులమని నిరూపించుకోవడానికి తాపత్రయపడుతున్నారు.

**పాదయాత్రలకు సైతం..**

తెలంగాణలో సరికొత్త రాజకీయ ప్రయోగం చేయాలన్న తలంపుతో ఆ ఇద్దరు అన్నా చెల్లెలు ఉన్నారు. పాదయాత్ర చేసి ప్రజలతో మమేకం కావాలని భావిస్తున్నారు. కేటీఆర్ తన పాదయాత్ర ద్వారా పార్టీ యంత్రాంగాన్ని ఉరకలెత్తించాలని చూస్తున్నారు. కవిత మాత్రం క్షేత్రస్థాయిలో ప్రజల మధ్య ఉంటూ తన ఇమేజ్ ను ప్రక్షాళన చేసుకోవాలని చూస్తున్నారు. ఒకే ఇంట్లో ఇద్దరు నేతలు.. ఒకే పేరు కోసం.. ఒకే రకమైన కార్యాచరణతో బయలుదేరుతుండటం మాత్రం పొలిటికల్ సర్కిల్స్ లో హాట్ టాపిక్ అవుతోంది. గులాబీ గూటిలో జరుగుతున్న వారసత్వ పోరు.. తెలంగాణ రాజకీయాల్లో పెను మార్పులకు నాంది పలుకుతుందని పొలిటికల్ పండిట్స్ అభిప్రాయపడుతున్నారు.

# డేటా వినియోగంపై బాబు ప్రత్యేక దృష్టి

## డేటా డ్రివెన్ డిసిషన్ మేకింగ్‌పై ఉన్నతస్థాయి సమీక్ష

అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో రియల్ టైమ్ గవర్నెన్స్ (సమావేశం జరిగింది. వెలగపూడి సచివాలయంలోని ఆర్‌టిజిఎస్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన ఈ సమావేశంలో డేటా డ్రివెన్ డిసిషన్ మేకింగ్‌పై ఉన్నతస్థాయి చర్చ జరిగింది. పాలనలో డేటా వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించిన సీఎం, రియల్ టైమ్ గవర్నెన్స్ వ్యవస్థ పనితీరును సమీక్షించారు. ముఖ్య శాఖల కార్యదర్శులతో పాటు ౯÷నాన్స్, ఎ÷-లానింగ్, వెల్ఫేర్ శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డేటా లేక్ నిర్మాణం, టెక్నాలజీ వినియోగం, డేటా అనలిటిక్స్ ద్వారా నిర్ణయాలు తీసుకునే విధానాలపై చర్చించారు. పాలనలో టెక్నాలజీ వినియోగాన్ని మరింత పెంచాల్సిన అవసరం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. వివిధ సంస్థల ప్రతినిధులతో పాటు డిజిటల్ కార్పొరేషన్, ట్రికోర్, వాసర్ ల్యాబ్స్ ప్రతినిధులు కూడా సమావేశంలో హాజరయ్యారు. అన్న క్యాంటీన్ ట్రస్ట్, గ్రామ-వార్డు సచివాలయాల అధికారులు కూడా పాల్గొన్నారు.

## విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు చేయూతనందిస్తా

### ఒరగంటి ఎట్టయ్య- అంజమ్మ ఫౌండేషన్ చైర్మన్ ఒరగంటి శీను

### తోర్పునూరి నేహశ్రీకి ఆర్థిక సహాయం అందజేత...

**చౌటుప్పల్,ఏప్రిల్ 13,క్రైమ్ మిర్రర్ :** విద్యలో ప్రతిభ కనబరిచిన పేద విద్యార్థులకు తన వంతు చేయూత అందిస్తానని ఒరగంటి ఎట్టయ్య అంజమ్మ ఫౌండేషన్ చైర్మన్ వరగంటి శ్రీను తెలిపారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ లింగారెడ్డిగూడెం గ్రామానికి చెందిన తోర్పునూరి నేహశ్రీ ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ గ్రూపులో 470 మార్కులకు 466 మార్కులు సాధించింది.రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించిన నేహశ్రీ ని ఒరగంటి శ్రీనివాస్ గౌడ్ సోమవారం అభినందించి ఐదువేల రూపాయల నగదును అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు.. అనంతరం ఒరగంటి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ కళాశాలలో చదివి రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించడం అభినందనీయమన్నారు. నేహశ్రీ భవిష్యత్తులో మరింత ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు,సొంత గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తొర్పునూరి మల్లేష్ గౌడ్,తొర్పునూరి రవి గౌడ్, తొర్పునూరి లింగస్వామి, తొర్పునూరి రాజు, ఉప్కగుల అరుణ్, తొరుపునురి మల్లేష్ గౌడ్, దొడ్డి రాములు, బోడిగే ప్రభాకర్, తొర్పునూరి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.





## రాఘవాపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 13:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రాఘవాపురం గ్రామంలో సోమవారం రోజున వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ యరుకల యతీశ్వర్ గౌడ్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డ్ మెంబర్స్,గ్రామ ప్రజలు, రైతులు,మార్కెట్ డైరెక్టర్, ఆత్మకూరు(ఎం)మండల నాయకులు,తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## అభివృద్ధి పనుల కోసం ఎంపీని కలిసిన సర్పంచుల పోరం మండల చైర్మన్ కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 13:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని సోమవారం రోజు వారి కార్యాలయంలో కలిసి పలు అభివృద్ధి పనులకు సంబంధించిన కార్యక్రమాల గురించి చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచుల పోరం మండల చైర్మన్ సర్వపల్లి గ్రామ పంచాయతీ సర్పంచు కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, మండల కాంగ్రెసు పార్టీ నాయకులు కందడి అనంత రెడ్డి, కట్టేకోల హనుమంత్ గౌడ్, ఉప్పలయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత కార్యక్రమంపై అవగాహన కలిపించిన ఎస్సై లక్ష్మి నారాయణ



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 13:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెపహాడు గ్రామంలో సోమవారం రోజు ప్రజా పాలనా -- ప్రగతి ప్రణాళిక (99 రోజుల కార్యక్రమం)లో భాగంగా 13.04.2026 నుండి 18.04.2026 వరకు ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం రోడ్డు భద్రత కార్యక్రమాలలో భాగంగా తొలిరోజు గ్రామ సభను నిర్వహించారు.గ్రామ సభలో రోడ్డు భద్రత కమిటీని సర్పంచ్ ఆధ్వర్యంలో 8--9 సభ్యులతో ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సై లక్ష్మినారాయణ మాట్లాడుతూ ప్రజలకు హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించారు.హెల్మెట్ లేకుండా గ్రామంలో ప్రవేశించరాదని సూచించే ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని అన్నారు.మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.మైనర్లకు వాహనాలు ఇచ్చినట్లైతే వారి తల్లిదండ్రులు కూడా శిక్షర్హులవుతారని అవగాహన సందర్భంగా ఆయన తెలిపారు.నాలుగు చక్రాల వాహనం నడిపేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు.మద్యం సేవించి వాహనం నడపకూడదని అలాంటి సమయంలో వారిని కఠినంగా నిషేధించాలన్నారు. వాహనం నడుపుతున్నప్పుడు మొబైల్ ఫోన్ ఉపయోగించరాదని అన్నారు. వాహనం నడిపేవారు అధిక వేగంగా వెళ్ళకుండా నివారించాలని,గ్రామలలో వాహనాలను నెమ్మదిగా నడపాలన్నారు.ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు సూచికలు పాటించాలని, రాత్రి సమయంలో హెడ్ లైట్స్ సరిగా ఉపయోగించాలన్నారు. వాహనాలు నడిపే వారికి డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు.రోడ్డు దాటేటప్పుడు నియమాలను పాటించాలని,గ్రామాలలో ప్రమాదకర ప్రాంతాలు గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని అక్కడ ఉన్న కంప చెట్లను తొలగించవలెనని సూచించారు.పాదచారులు సురక్షితంగా ప్రయాణించేలా చూడాలన్నారు.పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్లు సురక్షిత డ్రైవింగ్ విధానంపైన,వర్షాకాలంలో రోడ్లపై జారి పడే ప్రమాదం ఉన్న చోట జాగ్రత్తలు తీసుకోవాలని, పాఠశాలల సమీపంలో స్పీడ్ బ్రేకర్లు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. అత్యంత ప్రాధాన్యతతో కూడిన సూచనలతో గ్రామ ప్రజలకు ఎస్సై లక్ష్మినారాయణ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుంకరి మంజుల పరుశురాములు, పంచాయతీ కార్యదర్శి సుజాత,ఉప సర్పంచ్,వార్డు మెంబర్లు,అంగన్వాడీ టీచర్, ఆశాకార్యకర్తలు,గ్రామ యూవత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


# హోర్ముజ్ క్లోజ్

(మొదటి పేజీ తరువాయి)

దీనితో హోర్ముజ్ జలసంధి పూర్తిగా మూసుకుపోయింది. ఇప్పటివరకు కొన్ని నౌకలైనా బయటికి రాగా.. ఇకపై ఒక్కటీ బయటికొచ్చే పరిస్థితి లేకుండా పోయింది. ఇరాన్ నౌకలు జలసంధి దాటి బయటికి వస్తే పేల్చేస్తామని అమెరికా హెచ్చరిస్తే.. తమ జోలికి వస్తే గల్ఫ్ దేశాల్లోని పోర్టులు వేటికీ రక్షణ ఉండదంటూ ఇరాన్ రెవెల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) ఘాటుగా స్పందించింది. దీనితో మళ్లీ ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. ఏ క్షణంలోనైనా కాల్పుల విరమణ ముగిసి, యుద్ధం మొదలుకావొచ్చనే ఆందోళన వ్యక్తమవుతోంది.

**చర్చలు విఫలం కావడంతో..**

పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో ఇస్లామాబాద్‌లో జరిగిన ఇరాన్ -అమెరికా శాంతి చర్చలు విఫలమైన సంగతి తెలిసిందే. అణు కార్యక్రమాన్ని వదులుకోవడానికి ఇరాన్ అంగీకరించకపోవడంతోనే చర్చల్లో ప్రతిష్ఠంభన ఏర్పడిందన్న ట్రంప్.. హోర్ముజ్ జలసంధిని దిగ్బంధిస్తామని హెచ్చరించారు. దీనికి సంబంధించి సోమవారం ట్రూత సోషల్‌లో పోస్టు పెట్టారు. ఇరాన పోర్టులకు వెళ్లే, ఆ దేశ పోర్టుల నుంచి వచ్చే నౌకలను సోమవారం సాయంత్రం 5.30 గంటల (అమెరికా కాలమానం ప్రకారం సోమవారం ఉదయం 10 గంటల) నుంచి అడ్డుకుంటామని పేర్కొన్నారు. అధ్యక్షుడి నిర్ణయానికి అనుగుణంగా పశ్చిమాసియాలోని అమెరికా సెంట్రల్ కమాండ్ ప్రకటన విడుదల చేసింది.



“పర్షియన గల్ఫ్‌తోపాటు గల్ఫ్ ఆఫ్ ఒమనలోని ఇరాన పోర్టులు, తీర ప్రాంతాలకు వెళ్లే, అక్కడి నుంచి బయలుదేరే అన్ని నౌకలను అడ్డుకుంటాం. అవి ఏ దేశానికి చెందినవైనా సరే ఈ దిగ్బంధం వర్తిస్తుంది. హోర్ముజ్ జలసంధి మీదుగా మిగతా గల్ఫ్ దేశాలకు రాకపోకలు సాగించే నౌకలకు ఎటువంటి ఆటంకం ఉండదు. అయితే జలసంధి మీదుగా రాకపోకలు సాగించే అన్ని నౌకలను తనిఖీ చేసి అనుమతిస్తాం. ఈ దిగ్బంధానికి సంబంధించి ఎప్పటికప్పుడు రేడియో ద్వారా వివరాలను ప్రసారం చేస్తాం. ఆ సందేశాలను అనుసరించాలని వాణిజ్య నౌకలకు సూచిస్తున్నాం. గల్ఫ్ ఆఫ్ ఒమన, హోర్ముజ్ జలసంధిలో ప్రయణిస్తున్న నౌకలు అవసరమైతే చానల్ 16 ద్వారా అమెరికా నౌకా దళాన్ని సంప్రదించాలి” అని పేర్కొంది. ఆహారం, మందులు, ఇతర అత్యవసరాలతో కూడిన మానవతా సాయం ఉన్న నౌకలను కూడా తనిఖీ చేస్తామని తెలిపింది.

**గల్ఫ్ దేశాల పోర్టులకు రక్షణ ఉండదు: ఐఆర్‌జీసీ**

తమ జోలికి వస్తే గల్ఫ్ దేశాల్లోని పోర్టులకు రక్షణ ఉండదని, అవసరమైతే వాటిని దిగ్బంధిస్తామని ఇరాన రెవెల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) హెచ్చరించింది. హోర్ముజ్‌ను దిగ్బంధించామన్న అమెరికా ప్రకటనపై ఘాటుగా స్పందించింది. అంతర్జాతీయ జలాల్లో నియంత్రణలు విధించడం అక్రమమని, అది దోపిడీతో సమానమని మండిపడింది. “ఇరాన పోర్టుల జోలికి వస్తే.. గల్ఫ్‌లో పోర్టులకు రక్షణ లేనట్టే. పర్షియన గల్ఫ్, గల్ఫ్ ఆఫ్ ఒమన ప్రాంతంలో ఉంటే అందరికీ భద్రత ఉండాలి. లేకుంటే ఎవరికీ ఉండదు. హోర్ముజ్ జలసంధికి సమీపంగా ఏవైనా యుద్ధ నౌకలు వస్తే.. కాల్పుల విరమణను ఉల్లంఘించినట్టే..” అని ఐఆర్‌జీసీ స్పష్టం చేసింది. హోర్ముజ్ జలసంధిపై నియంత్రణ, నిర్వహణ కోసం శాశ్వత వ్యవస్థను సిద్ధం చేస్తున్నట్టు తెలిపింది. కాగా, ఒక అక్రమ యుద్ధాన్ని గెలవడం కోసం ప్రపంచ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తారా అని ఇరాన విదేశాంగ శాఖ ట్రంప్‌ను ప్రశ్నించింది. మనకు మనమే నష్టం కలిగించుకునే చర్యలతో ప్రయోజనం ఏమిటని నిలదీసింది.

**పర్షియన గల్ఫ్‌లో చిక్కుకున్న 15 భారత నౌకలు**

హోర్ముజ్ జలసంధి మూసివేతకు ముందు 25 భారత నౌకలు పర్షియన గల్ఫ్ ప్రాంతంలో ఉండిపోయాయని అధికార వర్గాలు వెల్లడించాయి. క్రమంగా అందులో 10 నౌకలు హోర్ముజ్‌ను దాటి రాగా, మిగతావి అక్కడే చిక్కుకుపోయాయని తెలిపాయి. అందులో ఒక డ్రెడ్జింగ్ నౌక, మరో రసాయనాల నౌకతోపాటు ఎల్ఎనజీ, ఎల్పీజీ, చమురు ట్యాంకర్లు, కంటైనర్ షిప్‌లు ఉన్నాయని వెల్లడించాయి. ఇప్పుడు అమెరికా కూడా హోర్ముజ్ దిగ్బంధానికి దిగడంతో.. ఆ నౌకలు ఎప్పుడు తిరిగి వచ్చేదీ స్పష్టత లేకుండా పోయిందని పేర్కొన్నాయి.

# కెసిఆర్ పై గురిపెట్టిన సీతక్క!

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :**

తెలంగాణ రాజకీయాల్లో పొలిటికల్ హీట్. మంత్రి సీతక్క ఏకంగా మాజీ సీఎం కేసీఆర్ కు లీగల్ నోటీసులు పంపించడం సంచలనంగా మారింది. రాష్ట్ర రాజకీయాల్లోనే ఈ ఘటన ప్రకంపనలు రేపుతోంది. గత కొద్దిరోజులుగా గులాబీ పార్టీ సీతక్కను టార్గెట్ చేసుకుంది. ఆమె శాఖలో అవినీతి జరిగిందని చెబుతూ అనుకూల మీడియాతో పాటు సోషల్ మీడియాలో ప్రచారం చేస్తోంది. దీనిపై ఘాటుగా స్పందించిన సీతక్క తప్పుడు ప్రచారం చేస్తే చెప్పుతో కొడతాను అంటూ గట్టిగానే హెచ్చరికలు పంపారు. అంతటితో ఆగకుండా కెసిఆర్ కు లీగల్ నోటీసులు పంపారు.

**స్మార్ట్ ఫోన్లలో అవినీతి..**

ఇటీవల అంగన్వాడీ ఉద్యోగులకు తెలంగాణ సర్కార్ స్మార్ట్ ఫోన్లు అందించింది. తక్కువ ధరవి అందించి.. ఎక్కువ కోడ్ చేశారని.. భారీగా నిధులు పక్కదారి పట్టించారని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నేతలు ప్రకటనలు చేస్తున్నారు. సోషల్ మీడియాలో సైతం పెద్ద ఎత్తున ప్రచారం నడుస్తోంది. మంత్రి సీతక్క శాఖలో భారీ అవినీతి అంటూ ప్రచారం జరుగుతోంది. దీనిపై ఘాటుగానే స్పందించారు మంత్రి సీతక్క. తనపై తప్పుడు ప్రచారాలు మానుకోకుంటే కచ్చితంగా బుద్ధి చెబుతానని... చెప్పుతో కొడతానని కూడా హెచ్చరికలు జారీ చేశారు. అయినా సరే సోషల్ మీడియాలో వీటిపై తప్పుడు ప్రచారాలు మానడం లేదు. అదేపనిగా ప్రచారం చేస్తుండడంతో మంత్రి సీతక్క మరోసారి స్పందించారు. చట్టపరమైన పోరాటానికి సిద్ధమయ్యారు. గులాబీ పార్టీ సోషల్ మీడియా వేదికగా చేస్తున్న ఆరోపణలు తన ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నాయని.. దీనికి ఆ పార్టీ అధినేతగా కేసీఆర్ ఏ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

**లెక్కలతో కౌంటర్..**

మంత్రి సీతక్క లెక్కలతో కౌంటర్ ఇవ్వడమే కాకుండా 48 గంటలపాటు డెడ్లైన్ విధించారు. బహిరంగ క్షమాపణ చెప్పకుంటే పరువు నష్టం దావాతో పాటు క్రిమినల్ చర్యలు తీసుకుంటామని కూడా హెచ్చరించారు. అంగన్వాడి ఫోన్లో కోసం కేటాయించిన మొత్తం టెండర్ విలువ రూ.44 కోట్లు అయితే.. అందులో రూ.30 కోట్లు అవినీతి జరిగిందని ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇది ప్రాథమిక గణిత సూత్రాలకు కూడా విరుద్ధమని.. కేవలం తనపై బురద చల్లడానికి అలాంటి అవాస్తవాలు ప్రచారాలు చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. పారదర్శకంగా టెండర్ల ప్రక్రియ జరిగిందని.. ఇందులో దాచడానికి ఏమీ లేదని కూడా ఆమె చెప్పుకొచ్చారు. తన ప్రతిష్టను దెబ్బతీసేలా సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులను వెంటనే తొలగించాలని ఆమె డిమాండ్ చేశారు.

# భూ పరిపాలనకు కొత్త దిక్సూచి భూభారతి

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో కుప్పకూలిన రెవెన్యూ వ్యవస్థను గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో పునర్నిర్మిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. భూహక్కుల పరిరక్షణ, పారదర్శకత, అవినీతి రహిత సేవలు సామాన్యుడికి సులభంగా అందేలా గత ఏడాది రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం తెలంగాణ చరిత్రలో కీలక సంస్కరణగా నిలుస్తోందన్నారు. ఈనెల 14వ తేదీతో భూభారతి చట్టం అమలులోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా సోమవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి గారు అధికారులతో భూభారతి చట్టంపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇది కేవలం ఒక చట్టానికి ఏడాది పూర్తైన సందర్భం మాత్రమే కాదని, తెలంగాణ రాష్ట్రంలో భూహక్కుల రక్షణకు ప్రారంభమైన కొత్త శకానికి నాందిపలికిన రోజని వ్యాఖ్యానించారు. భూభారతి చట్టానికి ముందు ఆ తర్వాత ఉన్న పరిస్థితులపై అధికారులతో చర్చించారు. ఈ చట్టం తీసుకువచ్చే నాటికి ధరణి పోర్టల్ వల్ల తెలంగాణ ప్రజానీకం ఎదుర్కొన్న పరిస్థితులను ఈ సందర్భంగా మంత్రిగారు గుర్తు చేశారు.

# ప్రజావాణి ఫిర్యాదులు త్వరగా పరిష్కరించాలి

### అధికారులకు కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశాలు

**మంచిర్యాల ఏప్రిల్ 13 (క్రైమ్ మిర్రర్) :** ప్రజావాణి కార్యక్రమంలో అందిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. సోమవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, ఇంచార్జ్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు పాల్గొన్నారు. వివిధ మండలాలకు చెందిన ప్రజలు భూ వివాదాలు, రికార్డుల లోపాలు, పత్తాలు,గృహ స్థలాల కేటాయింపు తదితర సమస్యలపై వినతిపత్రాలు సమర్పించారు.కన్నేపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన దుర్గం సంతోష్ కుటుంబ భూమిపై అక్రమ పట్టా రద్దు చేయాలని కోరగా, లక్షెట్టిపేట మండలం పోతపల్లి గ్రామానికి చెందిన రాయలింగు భూ రికార్డుల సవరణ కోరారు. కాజీపేట మండలం కమలాపూర్‌కు చెందిన మెంద్రపు లక్ష్మి భర్తకు చెందిన భూమిపై న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.అలాగే బెల్లంపల్లి ప్రాంతంలో డంపింగ్ యార్డ్ భూమి వివాదంపై హైకోర్టు ఆదేశాల అమలు కోరుతూ అన్వర్ ఖాన్ వినతిపత్రం సమర్పించారు. చెన్నూర్ మండలానికి చెందిన అయిత రామ్ రెడ్డి భూమి నమోదు, పిల్లల మర్రి సంధ్య గృహ స్థలం కేటాయింపు, మందమర్రి మండలానికి చెందిన చాట్ల సుగుణ ఇంటి నంబర్, ఎన్‌ఓసీ మంజూరు, పల్లె మల్లేష్ అక్రమ నిర్మాణాల నిలిపివేత వంటి అంశాలపై దరఖాస్తులు అందాయి.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొత్తం 60 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. ప్రతి దరఖాస్తును సమన్వయంతో పరిశీలించి త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# గ్రానైట్ అండ్ మార్కర్స్ ట్రేడర్స్ వారి ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

## ముఖ్యఅతిథిగా రాష్ట్ర గిడ్డంగుల శాఖ చైర్మన్ రాయల నాగేశ్వరరావు





**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి :** ఈ రోజు ఖమ్మం గ్రానైట్ అండ్ ట్రేడర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరం ఈ యొక్క వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర గిడ్డంగుల శాఖ చైర్మన్ శ్రీ రాయల నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బను కట్ చేసి శిబిరాన్ని ప్రారంభించారు ఈ యొక్క శిబిరం నందు ప్రముఖ హాస్పిటల్ హైదరాబాద్ యశోద వైద్య బృందం చే నిర్వహించబడింది ఖమ్మంలోని ప్రముఖ నేత్ర వైద్యులు వాసన్ ఐ కేర్ వారు మరియు సాయి కేర్స్ డెంటల్ వారు పాల్గొనడం జరిగింది ఈ శిబిరంలో డాక్టర్ పర్యవేక్షణలో ఉచితంగా పరీక్షలు నిర్వహించడం జరిగింది ఈ ఈ కార్యక్రమంలో గుర్రాలపాడు ఏడవ డివిజన్ కౌన్సిలర్ బుర్ర మహేష్ గారు మరియు స్లాబ్ ఫ్యాక్టరీ ఓనర్ అసోసియేషన్ ఓనర్స్ అసోసియేషన్ సెక్రటరీ గారు గోపాల్ రావు గారు కోశాధికారి పరమేశ్వర్ రెడ్డి సభ్యులు పాల్గొని హర్షం వ్యక్తం చేయడం జరిగిందిసంఘం సలహాదారులు అదాలత్ నరేంద్ర గారి వారి సలహా మేరకు ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మరో గౌరవ సలహాదారుడు వెంపటి వెంకటేశ్వర్లు గారు మరియు గౌరవ అధ్యక్షుడు వెంపటి ఉపేందర్ గారు అధ్యక్షుడు నూనావత్ కిషన్మరియు సెక్రటరీ జానీ పాషా ట్రెజరర్ ఆకుల సైదులు గారు ఉపాధ్యక్షుడు ఎం నజీర్ పాషా గారు కాత్రం గిరి గారు గోవింద భద్రం గారు ట్రెజర్ 2 ముది శెట్టి రామూర్తి జెయింట్ సెక్రటరీ నామాల నరసింహారావు జుజ మెంబెర్స్ అంజి మిగతా గ్రూప్ సభ్యులు ఉట్ల రఘు గారు దుర్గా రావు వీరబాబు పాల్గొనడం జరిగింది ఈ వైద్య శిబిరం నందు ఖమ్మం అండ్ మార్కర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో సుమారు 500 మందికి వైద్య పరీక్షలు చేయించడం జరిగింది



# కోనోకార్పస్ మొక్కల తొలగింపుకు వినతి పత్రం అందజేత

**ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి: తహశీల్దార్ రాంప్రసాద్**

**స్థానిక జాతి మొక్కలనే నాటాలి: గ్రీన్ వే ఎన్విరాన్మెంటల్ సొసైటీ డిమాండ్**

**క్రైమ్ మిర్రర్ పాలేరు:** గ్రామ చెరువులు, ప్రజా ప్రదేశాలు, రహదారుల పక్కన విస్తరిస్తున్న కోనోకార్పస్ మొక్కల వల్ల పర్యావరణం, ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాలు పడుతున్నాయని పేర్కొంటూ గ్రీన్ వే ఎన్విరాన్మెంటల్ సొసైటీ అధ్యక్షుడు దుద్దెల రవికుమార్ వినతి పత్రం అందజేశారు. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎంపీడీవో యం.యర్రయ్య, స్థానిక తహసిల్దార్ రాంప్రసాద్ కు వినతిని సమర్పించారు. కోనోకార్పస్ మొక్కలు అధికంగా నీటిని పీల్చుకోవడం వల్ల చెరువుల నీటి మట్టం తగ్గిపోవడం, దీని వేర్లు రోడ్లు, కాలువలు, భవనాలకు నష్టం కలిగించడం జరుగుతోందని తెలిపారు. అలాగే ఈ మొక్కల నుండి వచ్చే పుప్పొడి వల్ల పిల్లల్లో శ్వాసకోశ సమస్యలు, అలర్జీలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల గ్రామ పరిధిలో ఉన్న కోనోకార్పస్ మొక్కలను వెంటనే తొలగించి, స్థానిక జాతి మొక్కలను నాటాలని సంబంధిత అధికారులను కోరారు.ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును అధికారులు బాధ్యతగా తీసుకుని, త్వరగా పరిష్కరించాలని. నేలకొండపల్లి తహశీల్దార్ రాంప్రసాద్ ఆదేశించారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఆయన బాధితుల నుంచి వినతులు స్వీకరించారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు**



**యాదాద్రి జిల్లా, ఏప్రిల్ 13, క్రైమ్ మిర్రర్ :** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు,రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి లు వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 65 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 46, పిడి హౌసింగ్ 4, సర్వేల్యాండ్ 4, జిల్లా పంచాయతీ 3 శిశు సంక్షేమం 2, జిల్లా గ్రామీణ అభివృద్ధి 2, సివిల్ సప్లై, కో-ఆపరేటివ్, డి పి ఆర్ఓ, మార్కెటింగ్ శాఖలకు ఒక్కటి చొప్పున వచ్చాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ,జెడ్పీ సి.ఈ.ఓ శోభారాణి ,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి , వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలో పూర్వ ప్రాథమిక విద్య

**సర్పంచ్ సురకంటి లావణ్య మధుసూదన్ రెడ్డి**

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని పెదనెమిల అంగన్వాడి సెంటర్లో సోమవారం ప్రీస్కూల్ విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సురకంటి లావణ్య మధుసూదన్ రెడ్డి,ఉప సర్పంచ్ వల్లమల్ల నరేష్ పాల్గొని చిన్నారులకు అక్షరాలను దిద్దించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలందరినీ అంగన్వాడీలకు పంపి పూర్వ ప్రాథమిక విద్యను అభ్యసించేలా చూడాలని తల్లిదండ్రులను కోరారు. అంగన్వాడీ కేంద్రాలలో ఆటపాటలతో విద్యాబోధన ఉంటుందని తెలిపారు.అనంతరం వైద్య సిబ్బంది అధ్వర్యంలో గ్రామ ఆరోగ్య పారిశుద్ధ్య మరియు పోషకాహార కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు నాగం కవిత,కనకం నాగమణి, ఆరోగ్య వైద్య సిబ్బంది శిరీష, ఉమారాణి, ఆశా కార్యకర్త దామల్ల ప్రమీల, అంగన్వాడీ ఆయాలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ప్రతిభతో ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చు :ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన వార్షికోత్సవం మరియు ఫేర్వెల్ కార్యక్రమంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. కాలేజీ 90 శాతం ఫలితాలు సాధించడం అభినందనీయమని, చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబరచడం సంతోషకరమన్నారు. ప్రతి విద్యార్థిలో ఉన్న ప్రతిభను గుర్తించి అభివృద్ధి చేసుకుంటే జీవితంలో విజయాలు సాధించగలరని, తన విద్యార్థి దశలో ఎదుర్కొన్న కష్టాలను గుర్తుచేసుకుంటూ, తల్లిదండ్రుల కష్టాన్ని గౌరవిస్తూ చదువుపై దృష్టి పెట్టాలని, ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు ప్రభుత్వ విద్యాసంస్థలు ఎంతో ఉపయోగపడుతున్నాయని, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయని, గురుకులాలు, జూనియర్, డిగ్రీ కాలేజీల ఏర్పాటు ద్వారా విద్యార్థులకు విస్తృత అవకాశాలు కల్పించబడినట్లు పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో కూడా అనేక విద్యాసంస్థలు ఏర్పాటు చేసి, స్థానికంగా విద్యను అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు.

నియోజకవర్గంలో పీజీ, ఇంజనీరింగ్, ఐటీఐ కాలేజ్ ఏర్పాటు కోసం కృషి చేస్తానని, ఇప్పటికే ప్రభుత్వానికి లేఖలు రాసినట్లు తెలిపారు. కాలేజీ భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల ఆలస్యమవడంతో విద్యార్థులపై తీవ్ర ఒత్తిడి పెరుగుతోందని, సుమారు 13 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడే పరిస్థితి ఏర్పడిందని, హైకోర్టు తీర్పు నేపథ్యంలో కాలేజీలు విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేసే పరిస్థితి రావడం దురదృష్టకరమని, ప్రభుత్వం తక్షణమే ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసి విద్యార్థులపై భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉన్నా తనను సంప్రదించాలని, ఎప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ మరియు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ సిహెచ్. ప్రసాద్, నాయకులు పెద్దబాయి ఆనంద్ రెడ్డి, సుర్ణగంటి అర్జున్, రామిడి రామిరెడ్డి, పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, లిక్కి కృష్ణారెడ్డి, బోయపల్లి శేఖర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్, కోఆర్డినేటర్లు రామరాజు, వెంకటరెడ్డి, జ్యోతి, నరసింహ, నరసింహరాజు, రేవతి, విజయశ్రీ, సుష్మిత, సురేష్ బాబు, వెంకన్న, రోహిత్ కుమార్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.







# నీటిని పొదుపుగా వాడాలి

**అలుగునూరు సర్పంచ్ కాస నరేందర్ యాదవ్**

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని అలుగునూరు గ్రామంలో జలజీవన్ మిషన్ ఆధ్వర్యంలో సోమవారం జల మహోత్సవం,రోడ్డు భద్రతల పై గ్రామసభ నిర్వహించి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాస నరేందర్ యాదవ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని,రోడ్డు నియమాలను పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ డిఈ రమేష్, ఏఈలు అశోక్,ఉదయ్ కుమార్,ఉప సర్పంచ్ గోరంట్ల వెంకన్న,వార్డు మెంబర్లు వెంకటరత్నం, కొండలు ఉప్పలమ్మ,రేస్ విజయ్, వనం నాగరాజ్,సోమలింగంపంచాయతీ కార్యదర్శి రమేష్, సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవాలి

**సుభాష్ నగర్ అంగన్వాడి టీచర్ అలివేల**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** గర్భవతులు బాలింతలు చిన్న పిల్లలు అధిక పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవాలని సుభాష్ నగర్ అంగన్వాడి టీచర్ అలివేల అన్నారు పోషణ మాసంలో భాగంగా చిరుధాన్యాలు



వాటి ఆవశ్యకత గురించి వివరించారు. పాలు, గుడ్డ, ఆకుకూరలు, చిరుధాన్యాలు తీసుకోవాలని పేర్కొన్నారు. పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉండడంతో పాటు పిల్లల మానసిక శారీరక ఎదుగుదలకు ఎంతగానో దోహదపడుతుందని చెప్పారు. అంగన్వాడీ టీచర్లు అలివేలు సుజాత, భాగ్యమ్మ , షమ, జైనబ్, షబాన ఉమేరా పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

# మర్రిగూడలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక

**రోడ్డు భద్రతపై గ్రామస్తుల ప్రతిజ్ఞ.**

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన, 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా, మర్రిగూడ గ్రామంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ వీరమళ్ళ శిరీష లోకేష్ గౌడ్ అధ్యక్షతన జరిగిన, ఈ కార్యక్రమంలో మర్రిగూడ సబ్ ఇన్స్పెక్టర్ మునగాల కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ





సందర్భంగా గ్రామంలో రోడ్డు భద్రతను పర్యవేక్షించేందుకు, సర్పంచ్ అధ్యక్షతన ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ కమిటీలో పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడీ టీచర్లు, వార్డు సభ్యులు, యువజన సంఘాల ప్రతినిధులు, రిటైర్డ్ ఉద్యోగులు సభ్యులుగా ఉంటారని తెలిపారు. గ్రామంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న స్పాట్లను గుర్తించి, ప్రజల భాగస్వామ్యంతో ప్రమాదాల నివారణకు, పటిష్ట చర్యలు చేపడతామని ఆయన పేర్కొన్నారు. వాహనదారులు ప్రయాణించే సమయంలో, తప్పనిసరిగా సీటు బెల్టు ధరించాలని, వాహనానికి సంబంధించిన ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు. అనంతరం గ్రామస్తులందరితో రోడ్డు భద్రత నియమాలను, పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీను నాయక్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ బషీరుద్దీన్, పంచాయతీ కార్యదర్శి యూసుఫ్, వార్డు సభ్యులు కొండాపురం నరేష్, నల్ల చంద్రశేఖర్ గౌడ్, ఏఎన్ఎం అరుణ, అంగన్వాడీ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జెవి కాలనీ పార్క్ లను అభివృద్ధి చేసి ఆక్రమణలు తొలగించాలి..

**ప్రజల ఆస్తిని కాపాడాలి.. బి ఆర్ ఎస్ పార్టీ..**



శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ : జెవి కాలనీ పార్క్ లను అభివృద్ధి చేసి ఆక్రమణలు తొలగించి ప్రజల ఆస్తిని కాపాడాలనీ శేరిలింగంపల్లి బిఆర్ఎస్ నాయకులు అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని శ్రీరామ్ నగర్ డివిజన్, గచ్చిబౌలి జెవి కాలనీ లో గల పార్కులను అభివృద్ధి చేయాలని, పార్కులలో జరుగుతున్న ఆక్రమణలను అడ్డుకోవాలని, కోరుతూ బీఆర్ఎస్ నాయకులు స్థానిక ప్రజల సోమవారం రోజు నిరసన కార్యక్రమాన్ని శ్రీరామ్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకుడు విజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా, బీఆర్ఎస్ నాయకులు మరబోయిన రవి యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిరసనకారులు మాట్లాడుతూ కాలని వాసుల వాకింగ్ కోసం, పిల్లలు ఆడుకోవడానికి, మహిళలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడం కోసం ఏర్పాటు చేసిన పార్కులు నేడు అస్తవ్యస్థంగా తయారయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక పార్క్‌లోని ఒక భాగాన్ని డంపింగ్ యార్డ్‌గా మార్చడం తో పాటు అక్కడ ఉన్న చెట్లు ఎండిపోయేలా చేసి ఓ భవన నిర్మాణ దారుడు పార్కు ప్రహరీ గోడను కొంచెం తొలగించడమే కాకుండా అందుకు సంబంధించిన ఇసుక, ఇనుప రాడ్లు, కంకర వేసుకొని వా చ్ మెన్ నివాసం కూడా ఏర్పాటు చేయడం దారుణమన్నారు. మరో పార్కులో వాహనాల పార్కింగ్‌గా వినియోగించుకుంటూన్నారని తెలిపారు. పెద్ద పెద్ద భవనాల తమ బౌండరీ వాల్స్‌ను పార్క్‌లోకి చొచ్చుకు వచ్చేలా నిర్మాణం చేపట్టడం చూస్తుంటే ఇవి అన్నీ పార్క్‌ను పూర్తిగా ఆక్రమించాలనే కుట్రకు నిదర్శనం అని ఆరోపించారు. ప్రభుత్వానికి స్పష్టమైన ఉద్దేశం ఉంది ఈ పార్క్ భూమిని పెద్ద బిల్డర్లకు అప్పగించి విక్రయించాలనే కుట్ర జరుగుతోందని తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రజల ఆస్తి అయిన ఈ పార్క్‌లను కాపాడటం మనందరి బాధ్యత.అని, అక్రమ ఆక్రమణలను వెంటనే తొలగించాలనీ, ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని కోరారు. పార్కుల్లో మొక్కలు పెంచి, పచ్చదనాన్ని కాపాడి ప్రజలకు ఉపయోగపడేలా చేయాలని కోరారు.పార్క్‌ను రక్షించేందుకు తక్షణ చర్యలు తీసుకోకపోతే, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గడ్డ మహేష్, శ్రీకాంత్ యాదవ్, రవి సాగర్, సంజీవ రెడ్డి ,బాల గౌడ్,జైపాల్ రెడ్డి,ఆటో యూనియన్ అధ్యక్షుడు ప్రసాద్,భూపాల్ రెడ్డి,జగదీష్,శ్రీను, అశోక్, ,సురేష్,రాజేష్,నాగ, వీర బాబు గౌతమ్,భూమేష్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**సర్పంచ్ పాండవుల లింగయ్య**

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** గ్రామ ప్రజలు రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని సర్పంచ్ పాండవుల లింగయ్య సూచించారు. సోమవారం మండల పరిధిలోని దిర్శనపల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించడం, సీటుబెల్ట్ వేసుకోవడం, మద్యం సేవించి వాహనం నడపకూడదని సూచించారు.యువత ప్రత్యేకంగా ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ, తమ ప్రాణాలను కాపాడుకోవడంతో పాటు ఇతరులకు కూడా భద్రత కల్పించాలని కోరారు. గ్రామంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు అందరూ కలిసి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పట్టేటి శృతి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ జన్మదిన వేడుకలు సోమవారం కల్వకుర్తి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి మహబూబ్ నగర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ గారు స్థానిక నాయకులతో కలిసి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. అనంతరం కార్యకర్తలు ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేశారు. బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. క్యాంప్ కార్యాలయంలో కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు బాలాజీ సింగ్ లు ఆనంద్ కుమార్ కు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

## తోర్పునూరి స్నేహశ్రీకి ప్రశంసల జల్లు

నగదు పారితోషకాలు అందజేత...

రాష్ట్రస్థాయిలో రాణించడం అభినందనీయం...

మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్




**చౌటుప్పల్,ఏప్రిల్ 13, క్రైమ్ మిర్రర్ :** నిరుపేద కుటుంబానికి చెందిన తోర్పునూరి నేహశ్రీ ఇంటర్మీడియట్లో రాష్ట్ర స్థాయిలో రాణించడం అభినందనీయమని మోగదాల పావని రమేష్ గౌడ్ అన్నారు.చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి లింగారెడ్డిగూడెం గ్రామానికి చెందిన తోర్పునూరి నేహశ్రీ ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ గ్రూప్ 470 మార్కులకుగాను 466 మార్కులు సాధించిన నేహశ్రీ కి అభినందనలు వెలివిరిసాయి.నిరుపేద కుటుంబానికి చెందిన నేహ శ్రీ ఇబ్రహీంపట్నంలోని ప్రభుత్వ మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల కళాశాలలో చదివి రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ నేహశ్రీని పలువురు ఘనంగా సన్మానించి నగదు పారితోషకాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ చైర్ పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్ 5000 వేలు ,13వ వార్డు కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ గౌడు 10,000, మొదటి వార్డు కౌన్సిలర్ కోసం రాకేష్ రెడ్డి 5000 వేలు,గౌడ సంఘం ప్రతినిధులు 10,000, ఓరగంటి ఎట్టయ్య అంజమ్మ ఫౌండేషన్ చైర్మన్ వరగంటి శ్రీనివాస్ గౌడ్ 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు నేహ శ్రీ విద్యలో మరింత ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశించారు. ఈ కార్యక్రమాలలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కళాకారుల గుర్తింపు కార్డులపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి.

**ప్రజా నాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి చలం.**



**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** నల్లగొండ జిల్లాలోని కళాకారులకు జారీ చేయాల్సిన, గుర్తింపు కార్డుల విషయంలో ప్రభుత్వం వెంటనే స్పష్టమైన, మార్గదర్శకాలను విడుదల చేయాలని, తెలంగాణ ప్రజా నాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి, చలం పాండురంగారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నల్లగొండలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ఆయన జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు.. ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలు ప్రకటిస్తున్నప్పటికీ, కళాకారుల గుర్తింపు కార్డుల జారీ ప్రక్రియపై, సరైన సమాచారం లేకపోవడంతో గ్రామీణ ప్రాంత కళాకారులు, తీవ్ర గందరగోళానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హత ప్రమాణాలు, దరఖాస్తు విధానంపై అధికారులను సంప్రదించినా, సరైన సమాధానం లభించడం లేదని, ప్రభుత్వం వెంటనే స్పందించి ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాల్లో పూర్తి వివరాలను అందుబాటులో ఉంచాలని ఆయన కోరారు. జిల్లా కేంద్రంలో ప్రత్యేక సహాయ కేంద్రాలను ఏర్పాటు చేసి, కళాకారులకు మార్గనిర్దేశం చేయాలని, ఒకవేళ ఈ సమస్యను పరిష్కరించడంలో జాప్యం చేస్తే, జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## దళిత బహుజనుల పాలిటి దేవుడు బాబా సాహెబ్ అంబేద్కర్

**మండల విద్యాధికారి మల్లికార్జున రావు**



**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** నాంపల్లి మండలం పరిధిలోని వడ్డెపల్లి ప్రాథమిక పాఠశాలలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నాంపల్లి మండల విద్యాధికారి మల్లికార్జున రావు మాట్లాడుతూ దేశానికి ఒక దారి చూపిన మహనీయుడు అంబేద్కర్ అని వారి ఆశయాల సాధన కొరకు ప్రతి ఒక్కరు నడుంకట్టాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా దళిత బహుజనుల పాలిట దేవుడిగా అంబేద్కర్ చరిత్ర లో నిలిచిపోతారని కొనియాడారు. విద్యార్థులు అంబేద్కర్ జీవిత విశేషాలను చదివి స్ఫూర్తిని పొందాలని సూచించారు. అంబేద్కర్ చిత్రపటాన్ని నల్ల బల్ల పై చక్కగా గీసిన బుషిపాక నక్షత్రను, అంబేద్కర్ వేషధారణ చేసిన నార పాక దిలీప్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జంపాల లక్ష్మి సైదులు, ఉప సర్పంచ్ భూషిపాక యాదయ్య, వార్డ్ సభ్యులు పొలగోని లక్ష్మమ్మ జంగయ్య, నాంపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అజయ్ కుమార్, గ్రామ కార్యదర్శి శివకుమార్ అంగన్వాడీ టీచర్ నవనీత, పాఠశాల ఉపాధ్యాయులు కిరణ్ కుమార్, లక్ష్మి, సి ఆర్ పి కేశవులు, వట్టికోటి నరసింహ, గ్రామస్తులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు



**రోడ్డు ప్రమాదాల నివారణ అందరి భాధ్యత.. తహసీల్దార్ కమలాకర్**

**రోడ్డు భద్రత నియమాలు పాటించాలి... ఎస్ఐ కోటేష్**

**క్రైమ్ మిర్రర్ ,హుజూర్ నగర్ (పాలకీడు):** రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కల్గి ఉండాలని పాలకీడు మండల తాసిల్దార్ కమలాకర్ అన్నారు.ప్రజా పాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా పాలకీడు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం లో రోడ్డు సేఫ్టీ గ్రామ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలకీడు మండల తాసిల్దార్ కమలాకర్ హాజరై మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు.సీట్ బెల్టు, హెల్మెట్, ట్రాఫిక్ నిబంధనలు ప్రమాద బీమా, పరిమితివేగం ,మద్యం సేవించి వాహనాలు నడపరాలని తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం పాలకీడు మండల ఎస్సై ఆర్ కోటేష్ ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు అందరు కట్టుబడి ఉండాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో

పాలకీడు మండల ఎంపీడీవో జీ లక్ష్మి, మండల కేంద్రం సర్పంచ్ పల్లి సుజాత, గ్రామ కార్యదర్శి రాజకుమార్, వై సర్పంచ్, మేకల లక్ష్మి, వార్డు మెంబర్లు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్ కు చిరు సన్మానం




**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** మహాదేవపూర్ మండల నూతనంగా నియ మితులైన సత్యనారాయణ తహసీల్దార్ కి జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ జాగృతి నాయకుడు పూతల నవీన్ సన్మానం సోమవారం వారిని మర్యా దపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా పూతల నవీన్ మాట్లాడుతూ మా గ్రామ పంచాయతీతో పాటు గ్రామ ప్రజల తరఫున మీకు స్వాగతం పలుకుతున్నామని అన్నారు ప్రభుత్వ పథకాల అమలులో మా మద్దులపల్లి గ్రామ పంచాయతీ నుండి సంపూర్ణ సహకారం అందిస్తామని మీ పదవీకాలం విజయవంతంగా ఉండాలని, మీరు ప్రజలకు మంచి సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూతల కిరణ్ కళ్యాణ్ జనార్ధన్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రతను పాటిస్తేనే సురక్షిత ప్రయాణం

- పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి
- ప్రభుత్వ వీఫ్,శాసనసభ్యులు బీర్ల ఐలయ్య
- అడిషనల్ డీజీపీ మహేష్ భగవత్, జిల్లా ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్
- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు






**యాదాద్రి జిల్లా,ఏప్రిల్ 13, క్రైమ్ మిర్రర్ :** ప్రతి ఒక్కరూ రహదారి భద్రతను పాటిస్తేనే సురక్షిత ప్రయాణం చేయవచ్చని పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం భువనగిరి కేంద్రం లోని 35 వార్డు లో అరైవ్ -- అలైవ్" కార్యక్రమానికి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మహేష్ భగవత్, లా అండ్ ఆర్డర్ అడిషనల్ డిజిపి మహేష్ భగవత్ ,ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్ ,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు మున్సిపల్ చైర్ పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవి కుమార్, అడిషనల్ లక్ష్మీనారాయణ , డి.ఎస్.పి రవీందర్, భువనగిరి ట్రాఫిక్ డిఎస్పి ప్రభాకర్ రెడ్డి, జిల్లా రవాణా అధికారి సాయికృష్ణ,ఎం . రమేష్ , ఇన్స్పెక్టర్ భువనగిరి టౌన్ పోలీస్ స్టేషన్ లు ఈ కార్యక్రమంలో ముఖ్య వ్యక్తులుగా పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "99 రోజుల ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న "అరైవ్ -- అలైవ్" కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాల్సిన అవసరం అందరిపై ఉందని తెలిపారు. రోడ్డు భద్రతపై వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. పౌరులందరూ రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు వాళ్లని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. నిబద్ధతతో, బాధ్యతతో రోడ్డు ప్రమాదాల నివారణకు తన వంతు కృషి చేయాలన్నారు.ప్రజల సహకారం లేకుండా రోడ్డు ప్రమాదాలను పూర్తిగా నివారించడం సాధ్యం కాదని, అందరూ కలిసి పనిచేసినప్పుడే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని అన్నారు. అనంతరం అడిషనల్ డీజీపీ మహేష్ ఎం భగవత్ మాట్లాడుతూ...రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, డ్రైవింగ్ చేస్తూ మొబైల్ ఫోన్ వినియోగించడం వంటి అలవాట్లే ప్రమాదాలకు దారితీస్తుంది అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 7,500 మంది రోడ్డు ప్రమాదాల్లో మరణించడం చాలా బాధాకరమని పేర్కొన్నారు.ఈ పరిస్థితిని మార్చడం కోసం ప్రభుత్వం "అరైవ్ -- అలైవ్" వంటి కార్యక్రమాలను ప్రారంభించిందని తెలిపారు. అరైవ్ -- అలైవ్" వంటి ప్రజా ప్రయోజన కార్యక్రమాన్ని అమలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ ప్రమాదకర అలవాట్లను పూర్తిగా మానుకోవాలని, ప్రతి ఒక్కరూ తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాల పట్ల కూడా బాధ్యత వహించాలని తెలిపారు. హెల్మెట్ ధరించడం, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ ధరించడం తప్పనిసరి అని తెలిపారు.రోడ్డు భద్రతపై అవగాహనపెంపొందించడానికి పలు కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. అనంతరం జగదేవ్ పూర్ లో గల రోడ్డుగుంతలను, యం పి,అడిషనల్ డీజీపీ మట్టి పోసి గుంతలను పూడ్చారు. అలాగే రోడ్డు పై వస్తున్న వాహనదారున్ని ఆపి హెల్మెట్ డ్రైవింగ్ గురించి అవగాహన కల్పించారు.ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. ప్రస్తుతం రోడ్డు ప్రమాదాలు రోజురోజుకీ పెరుగుతున్నాయని, ముఖ్యంగా నిర్లక్ష్యం అధిక వేగం హెల్మెట్ వినియోగ లేకపోవడం వల్ల విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. యువతలో ట్రాఫిక్ నిబంధనలపై చైతన్యం కల్పించాలని. ముఖ్యంగా యువత రోడ్డు ప్రమాదాల వల్ల ప్రాణాలుకోల్పోతున్నారని ఆయన అన్నారు.ప్రజలు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తేనే ప్రమాదాలను తగ్గించవచ్చని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతను తమ వ్యక్తిగత బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ... ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు. వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి అన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల అమూల్యమైన ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు.రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన పెంపొందించేందుకు వారు ప్రతిజ్ఞ చేశారు.ఊరూరా అరైవ్ -- అలైవ్ గ్రామ సభలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు,వార్డ్ మెంబర్ లు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## చదువు మాత్రమే కాదు... సదుపాయాల్లోనూ హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ టాప్..!

### "నేషనల్ స్కూల్ అవార్డు సమిట్--2026"లో బెస్ట్ ఎడ్యుకేషనల్ ఫెసిలిటీస్0 గుర్తింపు

**అనంతపురం, ఏప్రిల్ 13(క్రైమ్ మిర్రర్):** అనంతపురం జిల్లాలోని హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ జాతీయ స్థాయిలో విశిష్ట గుర్తింపు సాధించింది. 2026 సంవత్సరానికి గాను నిర్వహించిన "నేషనల్ స్కూల్ అవార్డు సమిట్"లో ఈ పాఠశాల బెస్ట్ ఎడ్యుకేషనల్ ఫెసిలిటీస్ అవార్డును అందుకుంది. బెంగళూరులో జరిగిన ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో పాఠశాల మేనేజ్‌మెంట్ ప్రతినిధి పి. ప్రతాప్ రెడ్డి అవార్డును స్వీకరించారు. దేశవ్యాప్తంగా వివిధ విద్యాసంస్థల మధ్య ఈ అవార్డు సాధించడం పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది.విద్యార్థుల సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని పాఠశాల ఆధునిక సదుపాయాలు అందిస్తోంది. డిజిటల్ క్లాస్‌రూమ్‌లు, సైన్స్ మరియు కంప్యూటర్ ల్యాబ్‌లు, క్రీడా వసతులు, సృజనాత్మక కార్యక్రమాలు విద్యార్థుల ప్రతిభను వెలికితీసే దిశగా కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ అంశాలే ఈ అవార్డు సాధనకు ప్రధాన కారణాలుగా నిలిచాయి.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉత్తమమైన విద్యా వాతావరణం కల్పించడం మా లక్ష్యం. ఈ అవార్డు మా కృషికి గుర్తింపుగా భావిస్తున్నాం" అని జీఎం రామసుబ్బారెడ్డి, ఏజీఎం శంకర్ నారాయణ తెలిపారు. ఈ విజయంతో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తూ పాఠశాల యాజమాన్యానికి అభినందనలు తెలిపారు.

## గ్రామాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారు

### జిల్లా పంచాయితీ అధికారి,జిల్లా పరిషత్ డిప్యూటీ సి.ఈ.ఓ విష్ణువర్ధన్ రెడ్డికి వీడ్కోలు

ప్రజలకు చేరువైన పరిపాలనలో ఆయన చూపిన నిబద్ధత ప్రశంసనీయం...

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి



**యాదాద్రి జిల్లా,ఏప్రిల్ 13, క్రైమ్ మిర్రర్ :** జిల్లా పరిషత్ డిప్యూటీ సీ.ఈ.ఓ గా విష్ణువర్ధన్ రెడ్డి గ్రామాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని స్థానిక సంస్థలు కలెక్టర్ భాస్కరరావు అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా పరిషత్ డిప్యూటీ సి.ఈ.ఓ గా విధులు నిర్వహించిన విష్ణువర్ధన్ రెడ్డి కి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి డిఆర్డిఓ గా పదోన్నతి లభించి సూర్యాపేట జిల్లాకు బదిలీ పై వెళ్తున్న సందర్భంగా ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... తన పదవీకాలంలో జిల్లా పంచాయతీ అధికారిగా, జిల్లా పరిషత్ సి.ఈ.ఓ గా పనిచేసిన వివిధ రంగాలలో విశేష సేవలు అందించారని కొనియాడారు. వివిధ కార్యక్రమాలు సమర్ధవంతంగా అమలు, గ్రామాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజలకు చేరువైన పరిపాలనలో ఆయన చూపిన నిబద్ధత ప్రశంసనీయమని పేర్కొన్నారు.అధికారులు, సిబ్బంది, సహచరులు ఆయనతో కలిసి పని చేసిన అనుభవాలను పంచుకుంటూ, భవిష్యత్తులో ఆయన మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.జిల్లాలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ఏ ఒక్క చిన్న పొరపాటు లేకుండా సమన్వయంతో పంచాయతీ ఎన్నికలు నిర్వహించారని, ఎన్నికల్లో పోలింగ్ శాతం కూడా యాదాద్రి భువనగిరి జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని దానికి డిపిఓ ఎంతో కృషి చేశారని తెలిపారు. అనంతరం రెవెన్యూ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... క్రమశిక్షణ, నిబద్ధతో జిల్లా పంచాయతీ అధికారిగా, జిల్లా పరిషత్ సీఈవోగా ఎంతో సమర్ధవంతంగా, నిజాయితీగా విధులు నిర్వహించారని అన్నారు. ప్రతి ఒక్క ఫైలును సులభతరంగా పరిష్కారం అయ్యే విధంగా ఎంతో కృషి చేశారని, పంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా , ఏ చిన్న తప్పుకు తావు లేకుండా పంచాయతీ ఎన్నికలు నిర్వహించారని ముందు ముందు తన జీవితకాలంలో తాను ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో శోభారాణి, డిఆర్ఓ జయమ్మ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, ఆర్డీవో కృష్ణారెడ్డి, జె . ఏ.సి చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా. అధికారులు, సిబ్బంది, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం పేరు మార్పుతో కూలీల పొట్ట కొట్టొద్దు - కాంగ్రెస్

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పేరు మార్పు సాకుతో ఉపాధి హామీ కూలీల పొట్ట కొట్టద్దని కేకేసి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ టి రాజశేఖర్ రెడ్డి అన్నారు.చిట్యాల మండలంలోని పేరేపల్లి, గుండ్రాంపల్లి గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పేరు మార్చడానికి వ్యతిరేకిస్తూ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీ నరసింహ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలతో సంతకాల సేకరణ చేయించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పేరుని వి బి జి రామ్ జి పేరు గా మారుస్తూ నూతన చట్టాన్ని తీసుకురావడంతో ద్వారా ఉపాధి హామీకులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని తక్షణమే వి బి బి జి రామ్ జి చట్టాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించి ఉపాధి హామీ కూలీలకు అండగా నిలవాలని అన్నారు.ఉపాధి హమీ పథకం వలన గతంలో ప్రజలు సంవత్సరానికి 100 రోజుల పని హక్కు ఉండేదని కానీ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన చట్టం ద్వారా కూలీల పని అవకాశాలు తగ్గి తక్కువ వేతనాలకు పని చేయాల్సిన పరిస్థితి



ఏర్పడుతుందని పేర్కొన్నారు.రాహుల్ గాంధీ పార్లమెంటులో మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాల ని పోరాడుతున్నారని ఆయన పోరాటానికి మనందరం మద్దతు తెలపాలని కోరారు.ఈ కార్యక్రమంలో గుండ్రాం పల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నమ్ముల విజయ్, బొంగోని చెరువు సర్పంచ్ కట్ట ఆశయ్య,గుండ్రాంపల్లి ఉపసర్పంచ్ ఆకుల కృష్ణ,రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు అద్దెల లింగారెడ్డి, నాయకులు,బండ అంజయ్య, కుమారస్వామి,శ్రీను,మైనార్టీ సెల్ నాయకులు జిలాని,మున్న జానీ తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ నూర్జన్‌కు ఘన నివాళులు

### పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం...తెలంగాణ రాష్ట్ర ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు సబియా

**బాలానగర్, ఏప్రిల్ 13 (క్రైమ్ మిర్రర్) :** కూకట్‌పల్లి నియోజకవర్గంలో సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యురాలు కామ్రేడ్ నూర్జన్‌కు తెలంగాణ రాష్ట్ర ఆశా వర్కర్స్ యూనియన్ ఘనంగా నివాళులు అర్పించారు. సోమవారం స్థానికంగా నిర్వహించిన ఈ స్మారక కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆమె సేవలను స్మరించుకున్నారు. నూర్జన్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, రెండు నిమిషాల మౌనం పాటించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆశ వర్కర్స్ యూనియన్ కూకట్‌పల్లి నాయకురాలు సబియా మాట్లాడుతూ, నూర్జన్ మరణం కార్మిక ఉద్యమానికి తీరని లోటని పేర్కొన్నారు. ఆశ, అంగన్వాడీ, బీడీ కార్మికులు, మధ్యాహ్న భోజన సిబ్బంది వంటి అట్టడుగు వర్గాల సమస్యల పరిష్కారం కోసం ఆమె జీవితాంతం అహర్నిశలు శ్రమించారని తెలిపారు. కష్టకాలాల్లో కూడా వెనుదిరగకుండా, కార్మికుల హక్కుల కోసం పోరాడిన ధైర్యవంతురాలిగా ఆమెను గుర్తుచేశారు.



నూర్జన్ తన చివరి శ్వాస వరకు కార్మికుల సంక్షేమం కోసం కృషి చేశారని, ఆమె ఆశయాలను కొనసాగించడం ద్వారానే నిజమైన నివాళి అర్పించినట్టవుతుందని సబియా అన్నారు. నేటి తరానికి ఆమె పోరాట స్ఫూర్తి మార్గదర్శకమని, సమాన హక్కులు సాధించే దిశగా అందరూ కట్టుబడి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల, సోమలత, మంజుల, పుష్ప, నజియా తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రంగారెడ్డి జిల్లా, మండలవారీగా, షాద్నగర్, కేశంపేట, కడ్తాల్, కందుకూరు, కొత్తూరు, తలకొండపల్లి అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈక్రింది నెంబరుకు సంప్రదించగలరు.
Email ID: crimemirrorts@gmail.com
9393 44 6188

# భట్రాజు లు అన్ని రంగాల్లో చైతన్యవంతులు కావాలి

**సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి బొల్లెపల్లి సీతా రామరాజు పిలుపు**

**మేడ్చల్ జిల్లా (పడమర) శాఖ భట్రాజు సంఘం అధ్యక్ష,కార్యదర్శులు గా కూరపాటి కరుణాకర్ రాజు,లోలబట్టు కృష్ణంరాజు లు ఎన్నిక**






**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 13 (క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలోని భట్రాజు కులస్తులు అన్ని రంగాలలో చైతన్యవంతులు కావాలని ఆ దిశగా ముందడుగు వేద్దామని ఆ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి బొల్లేపల్లి సీతా రామరాజు పిలుపునిచ్చారు.మేడ్చల్ జిల్లా (పడమర) శాఖ సర్వసభ్య సమావేశం – ఎన్నికలు నియోజకవర్గ పరిధి సూరారం లోని కృషి హై స్కూల్ లో జిల్లా అధ్యక్షుడు కూరపాటి కరుణాకర్ రాజు అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆయన తోపాటు ఎన్నికల అధికారిగా వ్యాసభట్టు బాలరాజు,పరిశీలకులు గా ఇందివర్ రాజు,దశరథ దురేందర్ రాజు లు వ్యవహరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండిత విద్వాంసులుగా పేరున్న తమ కులస్తులపై కొంతమంది అజ్ఞానులు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా కులస్తులందరూ ఏకమై న్యాయం జరిగే వరకు పోరాడుదామని వ్యాఖ్యానించారు.సామాజిక రాజకీయ రంగాలలో ప్రత్యేక స్థానం సంపాదించి భవిష్యత్తులో భట్రాజుల సత్తా చాటుదామని ధైర్యం చెప్పారు..భట్రాజు సంఘ భలోపేతానికి ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేయాలని పేర్కొన్నారు.భట్రాజు అంటే సమాజంలో ఒక బాధ్యత గల పౌరుడిగా ఎదగాలన్నారు.. నూతనంగా ఎన్నికైన మేడ్చల్ జిల్లా భట్రాజు సంఘ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం నూతన కమిటీ సభ్యులను శాలువాతో సన్మానించి అభినందించారు.వరుసగా ఏకగ్రీవంగా మూడోవ సారి జిల్లా అధ్యక్షులు గా నియమితులైన కూరపాటి కరుణాకర్ రాజు మాట్లాడుతూ భట్రాజు ఫెడరేషన్ కు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించి వ్యక్తిగత రుణాలివ్వాలని,పాలక మండలి ఏర్పాటు చేయాలని,తమ కులస్తులు పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న వారిపై శిక్షించే విధంగా బీసీ అట్రాసిటీ చట్టం తెలంగాణ రాష్ట్రం తేవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.త్వరలోనే మహిళా విభాగాన్ని,యువజన విభాగాన్ని ఎన్నుకొనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సంఘం సాహితి కార్యదర్శి చక్రాల రేవతినంద్ భట్,మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి ప్రతికంఠం సావిత్రి,తదితరులు పాల్గొన్నారు.

**మేడ్చల్ జిల్లా పడమర శాఖ నూతన కార్యవర్గం**

అధ్యక్షులుగా కూరపాటి కరుణాకర్ రాజు,కార్యనిర్వాహక అధ్యక్షులుగా కాంచనపల్లి శ్రీకాంత్ రాజు,ప్రధాన కార్యదర్శిగా లోలబట్టు కృష్ణంరాజు, ఉపాధ్యక్షులుగా తంగెళ్ల రాధాకృష్ణ భట్,వి.వి.రాఘవ రాజు,కేశిపెద్ది వెంకటేశ్వర రాజు,వేమరాజు శేషంరాజు,బాహటం కృష్ణార్జున రాజు,సంయుక్త కార్యదర్శులుగా కూరపాటి శ్రీ రామరాజు (రాజు శ్రీరామ్),మొగసాటి సుధీర్ కుమార్ రాజు,వీణా వీరంరాజు,పైడికొండల జనార్దన్ రాజు,కోశాధికారిగా చక్రహరి శ్రీనివాస రాజు,కార్యనిర్వాహక కార్యదర్శి గా పోరంకి శ్యాంప్రసాద్ రాజు,ప్రచార కార్యదర్శులుగా సరస్వతి నరేందర్ రాజు,బట్టు ప్రవీణ్ రాజు,క్రీడా కార్యదర్శిగా ఉదయభాను రామకృష్ణ రాజు,సాంస్కృతిక కార్యదర్శిగా ఉడుమూడి మధువర్మ,తో పాటు కార్యవర్గ సభ్యులుగా ఉడుమూడి సత్యవాణి,మరి కొందరు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల పరిశీలకులు ధ్రువీకరించారు.

# రోడ్డు ప్రమాదాల పట్ల యువతను వాహనదారులను అప్రమత్తం చేయాలి

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**





ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా కుల్కచర్ల మండలంలో పర్యటించిన కలెక్టర్ క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: రోడ్డు ప్రమాదాల నివారణ పట్ల యువతను వాహనదారులను ప్రజలను చైతన్యం అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం కుల్కచర్ల మండలం బండవెలికిచర్ల గ్రామంలో నిర్వహించిన గ్రామసభకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల వల్ల 1,50,000 మంది ప్రాణాలను కోల్పోతున్నారని ప్రమాదాలను తగ్గించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామపంచాయతీ పంచాయతీ రాజ్ ఆర్ అండ్ బి జాతీయ రహదారులు ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆ ప్రాంతాలను గుర్తించి సూచిక బోర్డులతో పాటు ఇతర జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. చిన్నపిల్లలు హెల్మెట్ ధరించకుండా మత్తు పానీయాలు సేవించి అతివేగంతో వాహనాలు నడపడం వల్ల అధికంగా ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. కావున తల్లిదండ్రులు చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా జాగ్రత్త పడాలని కలెక్టర్ సూచించారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో వివిధ శాఖల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని వారు తెలిపారు. జిల్లాలో అధికారులు సమిష్టి కృషితో పనిచేసే విజయవంతం చేయాలని, గ్రామపంచాయతీ కార్యదర్శులు సర్పంచులు గ్రామ ప్రజలను భాగస్వాములను చేసినట్లయితే మార్పులు వస్తాయని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సుధీర్, కుల్కచర్ల తాసిల్దార్ మనోహర్ చక్రవర్తి, ఎంపీడీవో రామకృష్ణ నాయక్, ఎంఈఓ అబీబ్ అహ్మద్, కుల్కచర్ల ఎస్సై వి రమేష్ కుమార్,పంచాయతీ కార్యదర్శి జహంగీర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు, పాంబండ ఆలయ కమిటీ చైర్మన్ మైపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, గ్రామ సర్పంచ్ శ్రీనయ్య, అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కార్మికుల ధర్నాను జయప్రదం చేయండి

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ**



**చౌటుప్పల్,ఏప్రిల్ 13,క్రైమ్ మిర్రర్ :** ఉపాధి హామీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం, మోడీ తీసుకొచ్చిన విబి – జి రాంజి చట్టం రద్దు చేయాలని కోరుతూ ఈనెల 20, 21 తేదీలలో జిల్లా వ్యాప్తంగా అన్ని మండల ఎంపిడిఓ ఆఫీసుల ముందు నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమంలో ఉపాధి హామీ కార్మికులు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ పిలుపునిచ్చారు. సోమవారం చౌటుప్పల మండల పరిధిలోని పెద్దకొండూరు గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించిన అనంతరం మండల కేంద్రంలోని సంఘం కార్యాలయంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ... కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఎన్నో పోరాటాల ఫలితంగా తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి, రద్దుచేసి నూతనంగా జిరాంజి చట్టాన్ని తెచ్చి కార్మికుల పొట్టలు కొడుతున్నారని విమర్శించారు. చట్టంలో ఉన్న హక్కులు తీసి భూసాముల మీద, పెట్టుబడిదారుల మీద ఆధారపడి విధంగా ఈ నూతన చట్టం ఉన్నదని తెలిపారు. ఈ కేవైసీ పేరుతో కూలీలను పనికి బందు చేస్తున్నారని విమర్శించారు. పనికి పోతే డబ్బులు రావని, సరైన వేతనం రాదని, పని ప్రదేశంలో నీడ లేదని, టెంటు లేదని, తాగడానికి నీళ్లు లేవువని, మెడికల్ కిట్టు లేదని, భీమ సౌకర్యం లేదని కార్మికులు భయపడుతూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఉపాధి పనులకు వెళ్తున్నారని అన్నారు. మోడీ ప్రభుత్వం ఒక రకంగా పేదలను ఉపాధికి దూరం చేయడానికి ఈ జిరాంజి చట్టము తెచ్చారని అన్నారు. దేశ వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, వ్యవసాయ కూలీలు నూతన చట్టాన్ని రద్దు చేయమంటే ఎందుకు చేయడం లేదని మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని తిరిగి నిలబెట్టుకోవాలంటే నూతన చట్టం రద్దు కావాలంటే కార్మికులు అందరూ ఐక్యంగా, సంఘటితంగా ఈ నెల 20, 21 తేదీలలో జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న ధర్నాలలో పెద్ద ఎత్తున పాల్గొనాలని నర్సింహ ఉపాధి హామీ కార్మికులను కోరారు. ఈ సమావేశానికి రాష్ట్ర కమిటీ గంగాదేవి సైదులు,కమిటీ సభ్యులు మానే సాలయ్య, యాట బాలరాజు , నేరడి మహేష్, జంగం అంజయ్య, గువ్వల చంద్రయ్య, నీల శ్రీను, కొంతం శ్రీనివాస్ రెడ్డి, సత్తమ్మ, పెద్దకొండూరు గ్రామంలో జక్కిడి రమణారెడ్డి, బాల్ రెడ్డి, రవింద్ రెడ్డి, గూడూరు బాల్ రెడ్డి, సంజీవ రమేష్, దోతి కేతమ్మ, జక్కడి కలమ్మ, పాక అండాలు, గూడూరు కలమ్మ, ఊదరి కేతమ్మ, గుండెబోయిన పద్మ, బాలమణి తదితరులు పాల్గొన్నారు.

# ఐదవ అంతస్తు భవనం నుండి దూకి ఓ వ్యక్తి ఆత్మహత్య



**కూకట్ పల్లి, ఏప్రిల్ 13 (క్రైమ్ మిర్రర్):** ఐదవ అంతస్తు నుండి దూకి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శ్రీకాకుళం జిల్లా కు చెందిన భీమారావు (51) మూసాపేట లోని శ్రీరామ్ నగర్ కాలనీలో భార్య ఇద్దరు పిల్లలతో కలిసి నివాసం ఉంటున్నాడు. తరచుగా తన భార్యతో భీమారావు గొడవ పడతూ మద్యానికి బానిస అయ్యాడు. ఆదివారం రోజు అతని బావమరిది చనిపోవడంతో ఉదయం నుండి మద్యం సేవిస్తూ ఇంట్లోనే ఉన్నాడు. ఈ క్రమంలో సోమవారం మధ్యాహ్నం ఒంటిగంటకు ఇంట్లో ఎవరు లేని సమయంలో అతను నివాసం ఉంటున్న ఐదవ అంతస్తు బాల్కనీ నుండి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రి కి తరలించారు. ఈ మేరకు కూకట్ పల్లి పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు విద్యార్థులకు అవగాహన కలిగిస్తున్న ఎస్సై వి రమేష్ కుమార్



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై వి రమేష్ కుమార్, కృష్ణవేణి పాఠశాల విద్యార్థులకు రోడ్డు ప్రమాదాల నివారణకు గురించి అవగాహన కల్పించారు. రోడ్డు దాటేటప్పుడు జీబ్రా రోడ్డు ద్వారానే దాటాలని వాహనదారులు కూడా జీబ్రా రోడ్డును గుర్తించి వాహనాలను నడపాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఉపాధ్యాయులు విజయ అర్చన కుల్కచర్ల పోలీస్ సిబ్బంది రమేష్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కిస్మత్‌పూర్ డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో తాగునీటి సమస్యను పరిష్కరించాలి

**కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు నీరుడు శేఖర్‌ముదిరాజ్**



**గండిపేట(క్రైం మిర్రర్):** కిస్మత్‌పూర్ డివిజన్ పరిధిలోని డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో నెలకొన్న తీవ్రమైన తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు నీరుడు శేఖర్‌ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలతో కలిసి వాటర్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ జనరల్ మేనేజర్ లక్ష్మీకి వినతిపత్రం సమర్పించారు. ఎండాకాలం కారణంగా బోర్ బావుల్లో భూగర్భ జలాలు తగ్గిపోవడంతో కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించినప్పటి నుంచి ఇప్పటి వరకు కాలనీలో సరైన వాటర్ సప్లై?ల కనెక్షన్లు కూడా ఇవ్వలేదని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు కాలనీలో ఉన్న ఒక ప్రైవేటు బోరు ద్వారా ప్రజలు నీటిని ఉపయోగించుఉంటూ వచ్చారని, అయితే ప్రస్తుతం ఆ బోర్ కూడా ఎండిపోవడంతో పరిస్థితి మరింత క్లిష్టంగా మారిందన్నారు. ఈసమస్యపై కాలనీ ప్రజల తరపున సంబంధిత అధికారులకు పలుమార్లు తెలియజేసినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కాలనీలకు కనీసం తాగునీటి సరఫఱా కూడా చేయకపోవడం దురదష్టకరమని అన్నారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న రేవంత్‌రెడ్డి నేతత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను పూర్తిగా పట్టించుకోకపోవడం వారి పాలనా వైఫల్యాన్ని స్పష్టంగా చూపిస్తుందని వివరించారు. వెంటనే కాలనీలో నివసిస్తున్న ప్రజలకు నల్లా కనెక్షన్లు కల్పించాలని, అవసరమైతే ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా చేయాలని అధికారులను ఆయన డిమాండ్ చేశారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈగ లక్ష్మణ్, రాకేష్, రాజు, రామాచారి, శ్రీనివాస్, డేవిడ్, సంజు కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు


# నిఘా నేత్రాలతో నేరాలకు అడ్డుకట్ట

**ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం**

**సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు, వ్యాపారులు ముందుకు రావాలి**

**ప్రజల రక్షణలో పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుంది**

**నేరాల నివారణలో ప్రజలు భాగస్వామి కావాలి**

**సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ**



**క్రైమ్ మిర్రర్, సూర్యాపేట :** నిఘా నేత్రాలతో నేరాలకు అడ్డుకట్ట వేయవచ్చని సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు, వ్యాపారులు ముందుకు రావాలనీ జిల్లా ఎస్పీ నరసింహ కోరారు.సూర్యాపేట పట్టణం పోలీస్ స్టేషన్ నందు 75 సీసీ కెమెరాలు అనుసంధానంతో ఏర్పాటుచేసిన కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ జిల్లా ఎస్పీ నర్సింహా , సూర్యాపేట మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ వైస్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్ సూర్యాపేట డిఎస్పి, ఆర్టీవో, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేరాల నివారణ, నేరాల నియంత్రణ, నేరాల చేదనలో సీసీ కెమెరాలు ప్రాధాన్యత చాలా ఉన్నదని సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రజలు వ్యాపారస్తులు ముందుకు రావాలని నేరాల నివారణలో భాగస్వామ్యం కావాలని కోరారు. అభివృద్ధిలో రోజురోజుకు పురోగతి చెందుతున్న సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రజల భద్రతకు సూర్యాపేట పోలీస్ కట్టుబడి ఉందని నిరంతర అన్నిగా ఉంచి ప్రజలకు పోలీస్ సేవలను చేరువ చేస్తున్నాను తెలిపారు. భద్రతా చర్యల్లో భాగంగా సూర్యాపేట పట్టణంలో 75 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటిని నిత్యం పర్యవేక్షణ చేయటానికి పట్టణ పోలీస్ స్టేషన్ కు అనుసంధానం చేసి కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. సీసీటీవీ కెమెరాల నిఘాలతో నేరాలను అరికట్టవచ్చని తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే రక్షణగా నిలుస్తాయని ఒక్కో సిసి కెమెరా 100 నేత్రాలతో వంద మంది పోలీసులతో సమానమని అన్నారు. పట్టణంలో మరింత రక్షణ కల్పించడానికి సీసీ కెమెరాలు ఆధునికరిస్తున్నామని ఎక్కువ మొత్తంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తామని ఈ దిశగా ప్రజలను వ్యాపారము అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు స్థానిక ప్రజలు వ్యాపారులు ముందుకు రావాలని నేరాల నివారణలో భాగస్వామ్యం కావాలని కోరారు.

కమాండ్ అండ్ కంట్రోల్స్ సెంటర్ ప్రారంభోత్సవం నందు సూర్యాపేట మున్సిపాలిటీ చైర్మన్ నివేదిత లక్షాధి , వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్, ఆర్టీవో జయప్రకాశ్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## రాజేంద్రనగర్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని శుభ్రం చేసిన బీజేపీ నాయకులు

**గండిపేట(క్రైం మిర్రర్):** భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు సందీప్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ చౌరస్తాలో భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహాన్ని శుభ్రపరిచారు. విగ్రహం పరిసరాలు పరిశుభ్రం చేసి రంగులు వేశారు. ఈ కార్యక్రమంలో గోల్కొండ ఇన్‌చార్జ్ వై.శ్రీధర్, రాష్ట్ర ఎస్సీ మోర్చా కోరని సదానంద్, మాజీ అధ్యక్షులు బాబురావు, జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి వనితరెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా రవీందర్, బండారి బాలకృష్ణ, శశి, శ్రీనివాస్‌రెడ్డి, సరితరెడ్డి, కవిత, పద్మావతి, వేణుగోపాల్, విజయ్‌యాదవ్, పెంటయ్య, షేక్‌బాషా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను సందర్శించిన కలెక్టర్



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని బండవెల్లికిచర్ల గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మా ఇళ్లను జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులతో కలిసి సోమవారం సందర్శించారు. గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న ఇళ్ల పనుల పురోగతిని పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల నిర్మాణం వేగంగా పూర్తి అయ్యేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఇళ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన సామాగ్రి నీ సమయానికి అందించాలని, ప్రభుత్వం పేదలకు గృహాలు అందించేందుకు కట్టుబడి ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ హర్షకుమార్, ఎంపీడీవో రామకృష్ణ నాయక్ గ్రామ సర్పంచ్ సీనయ్య, పాంబండ చైర్మన్ మైపాల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి జహంగీర్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బ తగలకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నందున ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వడదెబ్బ తగలకుండా ప్రజలు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఒక ప్రకటనలో తెలిపారు. ఎండదెబ్బ తగలకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని ఎండలో బయట తిరగవద్దని అత్యవసర పరిస్థితి అయితే తప్ప ప్రజలు బయటికి రాకూడదని చిన్నారులు వయోవృద్ధులు ఇంటికే పరిమితం కావాలని ప్రతిరోజు సరిపడ త్రాగునీరు తీసుకోవాలని వదులుగా ఉన్న దుస్తువులను ధరించాలని బయటికి వెళ్ళేటప్పుడు గొడుగు టోపిని సన్నని లేత రంగు కాటన్ వస్త్రాలను దరించాలని ద్విచక్ర వాహనాలపై సుదూర ప్రయాణాలు చేయకూడదని సూర్యుని కిరణాలు శరీరంపై నేరుగా పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అలాగే ఎండలో పనిచేసే కార్మికులు తరచుగా నీటితో పాటు ఓఆర్ఎస్ ద్రావణాన్ని తీసుకోవాలని తద్వారా వడదెబ్బ నుండి శరీరాన్ని కాపాడుకోవచ్చన్నారు.అధిక మాంసకృత్తులు కలిగిన ఆహారాన్ని నిల్వ ఆహారాన్ని తినవద్దని నిలిపి ఉంచిన వాహనంలో పిల్లలను లేదా పెంపుడు జంతువులను వదిలివేయవద్దని వాహనం లోపల ఉష్ణోగ్రత పెరిగి ప్రమాదకరంగా మారవచ్చని అన్నారు.అధిక చమట దాహం బలహీనత తల తిప్పడం కండరాలు పట్టేయడం వంటి లక్షణాలు వున్నచో వడదెబ్బగా భావించి సమీప ఆరోగ్య కేంద్రం తీసుకెళ్లాలని కోరారు. అదే విధంగా వీరికి సహాయం అందే వరకు చల్లని ప్రదేశానికి తరలించాలని చల్లని నీటితో శరీరాన్ని తుడవాలనీ వీలైనంత గాలి తగిలే విధంగా జాగ్రత్త వహించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# జీరో మాతృ శిశు మరణాలు లక్ష్యంగా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ప్రతి ప్రసవం సురక్షితం అనే సందేశం ప్రజలకు చేరాలి**

**హై రిస్క్ గర్భిణీల గుర్తింపు, ప్రత్యేక పర్యవేక్షణ కీలకం**

**పాఠశాలల్లో పోక్సో అవగాహన, పిల్లల భద్రతపై ప్రత్యేక చర్యలు**

**మాతృ శిశు మరణాలు తగ్గింపు, సంక్షేమ శాఖపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** జిల్లాలో జీరో మాతృ, శిశు మరణాలు లక్ష్యంతో ప్రణాళికాబద్ధంగా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో మాతృ, శిశు మరణాలు తగ్గింపు, సంక్షేమ శాఖపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ప్రతి ప్రసవం సురక్షితంగా జరుగుతుందనే సందేశం ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో జీరో మాతృ, శిశు మరణాల లక్ష్య సాధనకు అన్ని విభాగాలు సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని అన్నారు. ప్రతి పీహెచ్‌సీ పరిధిలో హై రిస్క్ గర్భిణీలను తప్పనిసరిగా గుర్తించాలన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ అధ్యయనాల ప్రకారం 12 నుండి 15 శాతం గర్భిణీలు హై రిస్క్ కేటగిరీలో ఉంటారని తెలిపారు. ఏ పీహెచ్‌సీ హై రిస్క్ కేసులు లేవని నివేదిస్తే గుర్తింపు ప్రక్రియలో లోపాలు ఉన్నట్లేనని, అలాంటి ప్రాంతాల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న హై రిస్క్ గర్భిణీలను ఒక్క వారం లోపు పూర్తి స్థాయిలో గుర్తించి, వారి కోసం బర్త్ ప్లానింగ్ సిద్ధం చేయాలని సూచించారు. ఆరోగ్య శాఖలో అందుబాటు లో ఉన్న మానవ వనరులను సమర్థవంతంగా వినియోగించి ప్రతి పీహెచ్‌సీకి అవసరమైన సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ వారం నిర్వహించి, సున్నిత వర్గాల పిల్లల పూర్తి స్థాయి డేటా సేకరణ చేపట్టాలని ఆదేశించారు. పాఠశాలకు వెళ్లని పిల్లలు, అనాథలు, బాల కార్మికులు, సదరం కేటగిరీ పిల్లల వివరాలు సమగ్రంగా సేకరించి, అన్ని శాఖలతో సమన్వయం చేసి వారికి ప్రభుత్వ పథకాలు పూర్తి స్థాయిలో అందేలా చూడాలని తెలిపారు. పాఠశాలల్లో పోక్సో చట్టం అమలు బాధ్యతను ఉపాధ్యాయులకు అప్పగించి, బాలలపై దుర్వినియోగాన్ని గుర్తించేలా ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించా లని సూచించారు. పాఠశాలల్లో పిల్లల ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరించే ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలని, ఐసిడిఎస్, విద్యా శాఖలు ఈ అంశంపై పర్యవేక్షణ చేయాలని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆరోగ్య సమస్యలు ఉన్న పిల్లలను గుర్తించి అవసరమైన చికిత్స అందించాలనీ, అవసరమైతే పెద్ద ఆసుపత్రులకు తరలించి చికిత్స అందించాలన్నారు. ఆర్‌బీఎస్‌కే బృందాలు అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి పిల్లల ఆరోగ్యాన్ని పర్యవేక్షించాలని ఆదేశించారు. మాతృ, శిశు మరణాల ప్రతి ఘటనను విశ్లేషించి కారణాలను గుర్తించి పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గ్రామ స్థాయిలో ఆశా, అంగన్‌వాడీ సిబ్బంది చురుకుగా పని చేసి గర్భిణీల ఆరోగ్యంపై నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, డిసిహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్, డి.డబ్ల్యు.ఓ. వేల్పుల విజేత, డిసిపిఒ విష్ణు వందన, విద్యా శాఖ,

సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్‌లో రూ.300 కోట్ల విలువైన ఫారెస్ట్‌ల్యాండ్ భూకబ్జా

**అధికారులు స్పందించండి ఇది ప్రజల ఆస్తి, ప్రభుత్వ ఆస్తి**

**బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాచమల్ల జయసింహ**




**గండిపేట(క్రైం మిర్రర్):** కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు యత్నిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాచమల్ల జయసింహ డిమాండ్ చేశారు. శంషాబాద్ బీఆర్ఎస్ నాయకులు కొత్వాల్‌గూడ డివిజన్‌లోని 626 సర్వేనెంబర్‌లో కబ్జాకు గురైన స్థలాన్ని పరిశీలించి అక్కడ జరుగుతున్న అక్రమ లేఅవుట్ పనులను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 626 సర్వే నెంబర్ లో గల 176 ఎకరాల ఫారెస్ట్ ల్యాండ్ లో 9.5 ఎకరాల భూమిని బడా బాబుల అండ దండలతో యథేచ్ఛగా కబ్జా చేసి వెంచర్ లేఔట్ చేసి సామాన్య ప్రజలకు ప్లాట్లు గా అమ్మి మోసం చేసే ప్రయత్నం చేస్తునన్నారని అన్నారు. ఈ భూమి విషయంలో ఎందుకు రక్షకులే భక్షకులైనారు? ఎందుకు అధికారులు అంధులైనారు? ఎందుకు ఆరై నుండి కలెక్టర్ దాకా చూసి చూడనట్టు కళ్ళు ముసుకుంటున్నారు? ఎందుకు ప్రజాప్రతినిదులే ప్రజలను దీని జోలికి రావొద్దని చంపుతామని బెదిరిస్తున్నారు? ఈ భూకబ్జా లో పెద్ద పెద్ద నాయకులు ఉన్నారు మీరు దిని జోలికి రావొద్దని బెదిరిస్తూన్నారంటే తెలంగాణలో కాంగ్రెస్ పాలనన నాడుస్తున్నదా లేదా కబ్జాల రేస్ నడుస్తున్నదా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి గారు తన పార్టీలోకి తీసుకున్న నాయకులకు మీరు ఎక్కడైనా ఏదైనా కబ్జాలు చేసుకోవచ్చు అని క్లియరెన్స్ ఏమైనా ఇచ్చారా అని ప్రశ్నించారు. దీని మీద ఇంకా కళ్ళుమూసుకుని ఉన్నట్టు కాకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని మరియు ఈ అక్రమ వెంచర్ లో సామాన్యులు ఎవరు ప్లాట్ కొని మోసపోవద్దని ఇది గవర్నమెంట్ భూమి ఎప్పటికైనా మళ్ళీ ప్రభుత్వం అధీనం లోకి రావాల్సిందే నాని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆరెస్ శంషాబాద్ డివిజన్స్ 119 ,118 అధ్యక్షులు కొనమొల్ల శ్రీనివాస్,కొలను ప్రదీప్ రెడ్డి , కోఆర్డినేటర్ బుచ్చిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ జయసింహ రాచమల్ల,మహిళ అధ్యక్షులు పడమటి పరిమేశ్వరి, 118 డివిజన్ జనరల్ సెక్రటరీ చిన్నగండు రాజేందర్, మంచర్ల శ్రీనివాస్, మల్లేష్ ముదిరాజ్, యువ నాయకులు రమేష్ రాథోడ్ , శేఖర్, రాచమల్ల కార్తిక్, బక్క శ్రీకాంత్, చంద్రశేఖర్,గుంటి చరణ్, వత్తెల యాదయ్య, సీనియర్ నాయకులు హనుమంతు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## యువత మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి

**మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీజేపీ అధ్యక్షులు సురెడ్డి వినయ్‌రెడ్డి**



**గండిపేట(క్రైం మిర్రర్):** నేటి యువత మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీజేపీ అధ్యక్షులు సురెడ్డి వినయ్‌రెడ్డి అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని అంబేద్కర్ విగ్రహాల వద్ద బీజేపీ నాయకులు శుభ్రత కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ పరిసరాలను పూర్తిగా శ్న?రఖూ పరిచి, పుష్పాలతో అలంకరించి అంబేద్కర్ పట్ల గౌరవాన్ని చాటుకున్నారు. సమాజానికి సమానత్వం, న్యాయం అనే విలువలను అందించిన మహనీయుడు అంబ్కేదర్ అని ఆయన జయంతిని ఘనంగా నిర్వహించేందుకు ఈ శుభ్రత కార్యక్రమం చేపట్టనట్లు నాయకులు తెలిపారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీజేపీ అధ్యక్షులు సురెడ్డి వినయ్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా పార్లమెంట్ కన్వీనర్ జోగు రవి, ఓబీసీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ అడికే రాజు, రంగారెడ్డి జిల్లా ఐటీ ఇంచార్జ్ వెంకటరమణగుప్తా, బొమ్మ రాజు నర్సింహ్మా, గూడూరి అంజి, కొండాల, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 14-4-2026


# రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలి

**ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక పోలీస్ శాఖచే అవగాహన సదస్సు...**

**చైర్ పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్**

**సీఐ మన్మధ కుమార్, ట్రాఫిక్ సిఐ విజయమోహన్**



చౌటుప్పల్,ఏప్రిల్ 13, క్రైమ్ మిర్రర్: రోడ్డు భద్రత నిబంధనలు పాటించడం వల్ల ప్రమాదాలను నివారించి, ప్రాణాలను, ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునని, రహదారి భద్రత ప్రతి పౌరుడి బాధ్యత అని చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ తెలిపారు. సోమవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక భాగంగా చౌటుప్పల్ మున్సిపాలిటీలో 9వ వార్డులో పోలీస్ శాఖ అవగాహన సదస్సు కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్, చౌటుప్పల్ సిఐ జి.మన్మధ కుమార్ , ట్రాఫిక్ సిఐ విజయమోహన్, మున్సిపల్ వైస్ చైర్మన్ గోషిక వినయ్ కుమార్ లో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ... వాహనదారులు సెల్ఫోన్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు. ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరి ధరించాలని తెలిపారు. కారులో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు తప్పనిసరి పెట్టుకోవాలన్నారు.

**ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి: సిఐ జి మన్మధ కుమార్**

రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు, చౌటుప్పల్ డిఎస్పి పటోల మధుసూదన్ రెడ్డి సూచనల మేరకు అరైవ్ -అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్, ట్రాఫిక్ సిఐ విజయ మోహన్ లు తెలిపారు. వాహనదారులు వాహనాలను అతివేగంగా నడపకూడదని తెలిపారు. ట్రాఫిక్ లైట్లు, సైన్ బోర్డులను కచ్చితంగా పాటించాలన్నారు. వాహనాలను వినియోగించేటప్పుడు బ్రేకులు, లైట్లు,టైర్లు క్రమంగా తనిఖీ చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ పోలీస్ సూచనలను పాటించి సురక్షితంగా గమ్యస్థానాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. కారులో ప్రయాణించేటప్పుడు డ్రైవర్ తోపాటు ప్రయాణికులు అందరూ సీటు బెల్టు ధరించాలన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం నేరమని సూచించారు. పాదాచారులు రోడ్డు దాటేటప్పుడు జీబ్రా క్రాసింగ్ ఉపయోగించాలన్నారు. ఈ జాగ్రత్తలు ప్రాణాలను రక్షించడంతోపాటు సురక్షితమైన ప్రయాణానికి హామీ ఇస్తాయని అన్నారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, కౌన్సిలర్ దేప రమ్య రాజు , తొమ్మిదో వార్డు ప్రజలు, నాయకులు,కార్యకర్తలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పేద ప్రజల పక్షపాతి పల్లా కిరణ్ కుమార్

**నిత్యం ప్రజా సేవకు అంకితమైన పల్లా కిరణ్**

**ఖమ్మం కార్పొరేషన్ లో పలు డివిజన్ల లో గెలుపోటములను ప్రభాతం చేసే సత్తా పల్లా కిరణ్ ది**

**నేడు ఆయన అభిమానులు సమక్షంలో జన్మదిన వేడుకలకు సిద్ధం**



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మంలో కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నేత ప్రజానాయకుడు పల్లా జాన్ రాములు అంటే ఖమ్మం నగరంతో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈ పేరు తెలియని వారు ఉండరు. పల్లా జాన్ రాములు ఆదర్శ కమ్యూనిస్టుగా తన జీవితాంతం పేదలకు చేసిన సేవ అలాంటిది. అలాంటి తండ్రి కన్న కలలను సాకారం చేసేలా పేదలకు అండగా ఉంటున్నారు. ఆయన కుమారుడు పల్లా కిరణ్ కుమార్.నిత్యం తన వ్యాపారాలతో ఎంతో బీజీగా ఉన్నా తన తండ్రి పల్లా జాన్ రాములు నమ్మిన సిద్ధాంతాలతో పేద బడుగు బలహీన వర్గాలకు పలు రకాల సేవా కార్యక్రమాలు చేస్తూ నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు.పదవి ఉన్నా లేకున్నా పల్లా కిరణ్ నిత్యం ఖమ్మం నగరంలో ప్రజలకు పలు రకాల సేవా కార్యక్రమాలు చేస్తూ సమాజ సేవకుడు పల్లా కిరణ్ గా పేరు పొందారు. ఎవరికైనా కష్టం వచ్చినా సహాయం అవసరం వస్తే పల్లా కిరణ్ ని కలిస్తే పరిష్కారం చూపిస్తారనే భరోసా ని ఖమ్మంలోని పేదలకు అభాగ్యులకు కల్పిస్తూన్నారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి వందల మంది కరోనా భాధితులకు పేదలకు నిత్యవసరాలు బియ్యం కురగాయాలు పచ్చళ్ళు పంపిణీ చేశారు. ఉన్నత చదువులు చదివే స్తోమత లేని విద్యపై ఆసక్తి ఉన్న ఎంబిబిఎస్ ఇంజనీరింగ్ సీట్లు సంపాదించిన ఎంతోమంది పేద విద్యార్థులకు మీకు నేను అండగా ఉంటానని వారు ఫీజులు సైతం చెల్లించి వారి విద్య కోసం పల్లకిరణ్ ఆర్థిక సహాయం అందించారు. ఎంతోమంది పేద విద్యార్థుల ఉన్నత విద్యా కోసం ఆయన యొక్క సహాయ సహకారాలు అందిస్తున్నారు.విద్యార్థులకు ఇంజనీరింగ్ మెడిసిన్ డిగ్రీ పీజీ ఉన్నత చదువులకు ఆర్థిక సహాయం అందించే వారికి భరోసా కల్పిస్తున్నారు. గత ఏడాది ఖమ్మం నగరంలో మున్నేరు నది వరదకు నష్టపోయిన నిరాశ్రయులకు భాధితులకు జలగం నగర్ మోతీ నగర్ అగ్రహారం ధంసలాపురం ప్రాంతాలలో వందల మందికి నిత్యవసరాలు బియ్యం కూరగాయాలు బట్టలు పంపిణీ చేసి మరో సారి మానవత్వం చాటారు. ఖమ్మం నగరం లో ప్రతి ఏటా క్రిస్మస్ కు పేద క్రైస్తవులకు దుస్తులు నిత్యవరాలు పంపిణీ చేస్తారు. అంతేకాదు రంజాన్ మాసం పురస్కరించుకోని ముస్లిం మైనార్టీలకు బట్టలు సేమ్యా కిట్లు నిత్యవరాలు పంపిణీ చేసి ఇఫ్తార్ విందులు అటూ హిందు సోదరులు ఘనంగా జరుపుకునే వినాయకచవితి దేవీ నవరాత్రుల సంధర్భంగా వినాయకుని దుర్గా దేవి ల విగ్రహాలు ఇవ్వటం అన్నదానం కార్యక్రమాలు ఏర్పాటుకు సహాయ సహాకారాలు అందిస్తూ అందరి వాడిలా ప్రజల మదిలో నిలుస్తున్నారు. యువత కోసం టెన్నిస్ ఫుట్ బాల్ క్రికెట్ టోర్నమెంటు లు నిర్వహించి యువతను క్రీడల్లో ప్రోత్సహిస్తున్నారు. కరోనా సమయంలో ఉపాధి కోల్పోయిన ప్రైవేటు ఉపాధ్యాయులకు నిత్యవసర సరుకులు పచ్చళ్ళు పంపిణీ చేసి వారిని ఆదుకున్నారు. తండ్రి పల్లా జాన్ రాములు జయంతి వర్ధంతుల సందర్భంగా రక్తదాన శిభిరాలు ఉచిత వైద్య శిభిరాలు కంటి వైద్య శిబిరాలు దంత వైద్య శిబిరాలు అన్నదానాలు వృద్ధాశ్రమాలలో వికలాంగులకు చేయుత నిచ్చే పలు కార్యక్రమాలు నిర్వహిస్తూన్నారు. ఖమ్మం నగరం వన్ టౌన్ టూ టౌన్ త్రీ టౌన్ లలో ప్రజలకు పల్లా జాన్ రాములు ట్రస్ట్ ద్వారా ఎమ్మెల్సీ ఎన్నికల సంధర్భంగా ఓటర్ నమోదు సెంటర్లు ఏర్పాటు చేయటం. పాఠశాలల్లో అంగన్ వాడి కేంద్రాలలో విద్యార్థులకు పుస్తకాలు నోట్ పుస్తకాలు బ్యాగ్ లు పంపిణీ వంటివి నిర్వహిస్తున్నారు. ప్రమాదాలు జరిగిన సమయంలో పనికి వెళ్ళలేని పేద కార్మీకులకు వారికి అవసరమయ్యే బియ్యం నిత్యవసరాలు అందించటం హాస్పిటల్ కి వెళ్ళి ఖరీదైన వైద్యం పొందలేని వారికి ఆర్థికంగా ఎంతో మందికి సహాయ సహాకారాలు అందిస్తూ ఖమ్మం నగరంలో నిత్యం పలు సమాజీక సేవా కార్యక్రమాలలో పల్లా కిరణ్ తనదైన ముద్ర వేసుకున్నారు. ఖమ్మం కార్పొరేషన్ లో చాలా డివిజన్ లలో ప్రధాన రాజకీయ పార్టీల గెలుపోటములను ప్రభావితం చేసే సత్తా ఆయనకు ఉంది.గత కార్పొరేషన్ ఎన్నికల్లో ఆయన మద్దతు తెలిపిన అభ్యర్థులను గెలిపించి సత్తా చాటారు. ఆయనకు ఆయన కుటుంబానికి ప్రత్యేకమైనటువంటి అభిమానులు సైతం పలు డివిజన్లలో ఉన్నారు. ఖమ్మంలో నిజమైన సామాజిక సేవకుడిగా పల్లా కిరణ్ పొందుతున్నారు. నేడు పల్లా కిరణ్ జన్మదినం పురస్కరించుకొని ఖమ్మం నగరంలో పలుచోట్ల ఆయన అభిమానులు ఘనంగా జన్మదిన వేడుకలకు సిద్ధం చేస్తున్నారు.

# నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డితో మణికొండ మున్సిపల్ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్ భేటీ


**ప్రజల మార్కెట్ సమస్యకు నిబంధనలతో కూడిన పరిష్కారం**



గండిపేట(క్రైం మిర్రర్): ప్రజల జీవనోపాధి పూర్తిగా మార్కెట్‌పైనే ఆధారపడి ఉందని వెంటనే మార్కెట్‌ను తిరిగి అనుమతించాలని మణికొండ మున్సిపల్ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్ కోరారు. సోమవారం డిప్యూటీ కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డితో ఆయన పుప్పాలగూడ పైపులైన్ రోడ్ మార్కెట్ అంశంపై సమావేశమై ప్రజల సమస్యలను వివరించారు. ఈ విషయాన్ని సానుకూలంగా స్వీకరించి, వ్యాపారుల పరిస్థితిని అర్థం చేసుకోని మంచి మనస్సుతో స్పందించారన్నారు. చర్చలు ఫలప్రదంగా ముగిసి, కొన్ని నిబంధనలతో మార్కెట్‌ను మళ్లీ అనుమతించేందుకు అంగీకరించారన్నారు. ప్రతి 10--15 దుకాణాలకు ఇన్‌చార్జీ నియమించడం, మార్కెట్ వ్యర్థాల నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ బాధ్యతలు తీసుకోవడం, అలాగే వ్యాపారుల ఐడీ వివరాలను సేకరించి పోలీస్ శాఖకు సమర్పించడం వంటి నిబంధనలకు అన్ని వర్గాల వారు అంగీకరించారన్నారు. ఈ నిర్ణయం స్థానిక వ్యాపారులకు పెద్ద ఊరటనివ్వనుందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుంటామని ఆయన స్పష్టం చేశారు. ఈ పరిణామం పరిపాలన, ప్రజాప్రతినిధుల సమన్వయంతో సమస్యకు పరిష్కరం సాధ్యమవుతుందని మళ్లీ నిరూపించింది. ఈ సందర్భంగా సమస్య పరిష్కారానికి కృషినందుకు ప్రజలు కస్తూరి నరేందర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆరాంఘర్‌లోని ఎంఎస్ కళాశాలలో రహదారి భద్రతా అవగాహన కార్యక్రమం

**గండిపేట(క్రైం మిర్రర్):** ట్రాఫిక్ నియమనిబంధనలను పాటిస్తు రోడ్డు ప్రమాదాలను నివారిద్దామని రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సి.హెచ్.రాజు పిలుపునిచ్చారు. సోమవారం ఆరాంఘర్‌లోని ఎంఎస్ జూనియర్ కాళాశాలలో రహదారి భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రహదారి భద్రతా కమిటీని ఏర్పాటు చేశారు. రహదారి భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. అలాగే చర్చలు, ప్రతిజ్ఞ స్వీకరణ ద్వారా ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ కానిస్టేబుల్స్, విద్యార్థులు పాల్గొన్నారు.



## రైతుల భూములను గుంజుకునేందుకు కాంగ్రెస్ సర్కార్ కుట్రలు చేస్తుంది

**రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జీ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి**



**గండిపేట(క్రైం మిర్రర్):** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల భూములను గుంజుకోవాలని కొత్త కుట్రలకు పాల్పడుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జీ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి అన్నారు. హైదర్‌గూడలో రైతులు చేపడుతున్న న్యాయ పోరాటంలో ఆయన పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కిస్మత్‌పూర్, హిమాయత్‌సాగర్, దర్గా, హైదర్‌గూడలలో ఉన్న భూములను ల్యాండ్ ఆక్యూలేషన్ చేయడానికి దాదాపు ఐదు వేల కోట్లు ఖర్చు అవుతుందన్నారు. కానీ ప్రభుత్వం దగ్గర డబ్బులే లేనప్పుడు ఈ నిధులు ఎక్కడ నుంచి తీసుకువస్తారని ప్రశ్నించారు. కావాలని ప్రజల భూములను గుంజుకోవడం కోసం రేవంత్‌రెడ్డి సర్కార్ జిమ్మిక్కులు చేస్తుందన్నారు. రైతులంతా ఐక్యమత్యంగా ఉంటూ తమ భూములను కాపాడుకోవాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ పోరాడాలకు పూర్తి మద్దతు ఇస్తుందని మీతో పాటు తాము కూడా ఉద్యమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో కౌలన్ సుభాష్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, రైతులు పాల్గొన్నారు.



## విద్య రంగ సంక్షేమానికి - హక్కులు, బాధ్యతలు రెండు నేత్రాలాంటివి

**ఉపాధ్యాయ ఉద్యమానికి టి ఎస్ యు టి ఎఫ్ ఊపిరి**

**టి ఎస్ యు టి ఎఫ్ జింకల సత్యనారాయణ**

**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టి ఎస్ యు టి ఎఫ్) ఆవిర్భావ దినోత్సవాన్ని నాంపల్లి మండలం వడ్డెపల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణలో టీ ఎస్ యు టి ఎఫ్ సీనియర్ కార్యకర్త మహేశ్వరం వెంకటేశ్వర్లు (పి జి టి) ఉద్యమ పతాకను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా నాంపల్లి మండల టీ ఎస్ యు టి ఎఫ్ అధ్యక్షులు జింకల సత్య నారాయణ మాట్లాడుతూ అధ్యయనం - అధ్యాపనం - సామాజిక స్పృహ అనే లక్ష్యాలతో హక్కులు, బాధ్యతలు రెండు నేత్రాలుగా నిరంతరం విద్యారంగ సంక్షేమం కోసం రాజీ లేని పోరాటం చేస్తున్న ఏకైక ఉపాధ్యాయ సంఘం టి ఎస్ యు టి ఎఫ్ అని అన్నారు. సంఘం సభ్యులకు 13 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో నాంపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అజయ్ కుమార్, సంఘ సభ్యులు పల్లెటి వెంకటయ్య, శంకరయ్య, శ్రవణ్, యాదయ్య, సంపత్, వెంకటరమణ, కృష్ణ, శ్రీనివాస్, ఉజ్వల, శిరీష, అతియ తబస్సుమ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి దర్శించుకున్న కలెక్టర్ దీపక్ తివారి



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని బండ వెలికిచర్ల గ్రామంలో వెలిసిన ఏకశిలా పర్వతంగా పేరుగాంచిన శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామిని వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అడిషనల్ కలెక్టర్ సుధీర్ తో కలిసి సోమవారం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దక్షిణ భారత దేశంలో ఏకశిలా పర్వతంగా పేరుగాంచిన ఈ పుణ్యక్షేత్రాన్ని అభివృద్ధి పరిచే విధంగా కృషి చేస్తానని వారు తెలిపారు. ఆలయంలో ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బొలుసని భీమ్ రెడ్డి,ఆలయ కార్యనిర్వహణాధికారి బాల నర్సయ్య, కుల్కచర్ల తాసిల్దార్ మనోహర్ చక్రవర్తి,ఆలయ కమిటీ మాజీ చైర్మన్ మైపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు గ్రామ సర్పంచి సీనయ్య, ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి,అర్చకులు దశరథం పాండు శర్మ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సమస్యల పైన నిరంతర పోరాటం

**ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ**



మహిళా సమస్యల పైన నిరంతరం పోరాడేది అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘమని ఐద్వ జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ అన్నారు. సోమవారం చౌటుప్పల్ పట్టణంలో 12వ వార్డులు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ...అన్ని మండలాలలో గ్రామాలలో సభ్యత్వం నమోదు కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు. ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి మహిళకు 2500 ఇస్తానని ఇవ్వలేదన్నారు . చదువుకునే అమ్మాయిలకు స్కూటీలు ఇవ్వలేదన్నారు.ఈ హామీలన్నీ ఎప్పుడు ఇస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు . మహిళా సమస్యల పైన నిరంతరం పోరాడేది అఖిల భారత ప్రభుత్వం మహిళా సంఘం అని మహిళలు ఐద్వా లో అధిక సంఖ్యలో చేరాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి, పట్టణ నాయకురాలు చింతల రజిత, సుజాత, ప్రశాంతి, లావణ్య, అమరావతి, ఉష, శ్రావణి ,సరిత తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
10 మంగళవారం 14-4-2026

# సహారా కార్యాలయం ముందు బాధితుల ధర్నా

## డిపాజిట్ డబ్బులు చెల్లించాలని డిమాండ్



**మందమర్రి,ఏప్రిల్ 13(క్రైమ్ మిర్రర్):** మందమర్రి మార్కెట్‌లోని సహారా ఇండియా కార్యాలయం ముందు సోమవారం సహారా బాధితులు ధర్నా చేపట్టారు. ఫిక్స్‌డ్ డిపాజిట్‌గా పెట్టిన తమ డబ్బులు కాలపరిమితి ముగిసి 4-5 సంవత్సరాలు గడిచినా చెల్లించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.నల్ల బ్యాడ్జీలు ధరించి, ప్లకార్డులతో నిరసన తెలిపారు. "మా డబ్బులు వెంటనే చెల్లించాలి" అంటూ నినాదాలు చేశారు. సమస్యను తక్షణమే పరిష్కరించకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.సమస్య పరిష్కారానికి ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి,పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ స్పందించాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం కార్యాలయ మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక అధ్యక్షుడు, సహారా ఇండియా బాధితుడు గజెల్లి వెంకటయ్య,పలువురు బాధితులు పాల్గొన్నారు.



## వికలాంగులకు త్రీ విల్లర్ సైకిల్స్, చార్జింగ్ సైకిల్స్ అందజేసిన ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

**గండిపేట(క్రైం మిర్రర్):** శంషాబాద్ మండలంలోని వివిధ గ్రామాలలో అర్హులైన సుమారు 204 మంది వికలాంగులకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్(ఐఓసిఐ) సిఆర్ఎస్ నిధుల ద్వార అలింకో సంస్థ ఆధ్వర్యంలో త్రీ వీలర్స్ సైకిల్, ఛార్జింగ్ త్రీ వీలర్ సైకిల్‌లను పంపిణి చేశారు. చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేంద్ర నగర్ నియోజకవర్గ ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి బాత్కు శ్రీనివాస్‌యాదవ్, సుల్తాన్‌పల్లి గ్రామస్తులు గొంగళ్ల లలిత, గోసీ రాజులు పాల్గొన్నారు.

## 48వ డివిజన్ గణేష్ నగర్ ప్రాంతంలో ప్రభుత్వ అధికార్ల సమన్వయంతో మిషన్ భగీరథ పైపులను, కొత్త కరెంటు స్తంభాలను ఏర్పాటు చేస్తున్న కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** 48వ డివిజన్ గణేష్ నగర్ ప్రాంతంలో ప్రజలకు మంచినీటి కష్టాలకు చెక్ పెట్టే విధంగా డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు మిషన్ భగీరథ పైపులను ప్రభుత్వం అధికారుల సమన్వయంతో ఏర్పాటు చేస్తూ పైపుల ఏర్పాటు చేసే క్రమంలో అడ్డుగా వస్తున్న బండ రాళ్లను తొలగించి పూర్తిస్థాయిలో పారదర్శకంగా భగీరథ పైపుల ఏర్పాటు చేస్తూ అదేవిధంగా ఈ ప్రాంతంలో ప్రమాదకరంగా ఉన్న పాత విద్యుత్ స్తంభాలను తొలగించి వాటి స్థానంలో విద్యుత్ అధికారులచే కొత్త స్తంభాలను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని డివిజన్ కార్పొరేటర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.డివిజన్ లో జరుగుతున్న ఈ అభివృద్ధి పనుల పై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమంలో డివిజన్ దీ=ూ నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మహిళా అభివృద్ధి మహిళా సాధికారత అంశంపై అవగాహన

### బోస్కో సేవ కేంద్రం సహకారంతో నీడ్స్ మంచి పరిసరాల విద్యాభివృద్ధి సంస్థ




**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 13:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రాయిపల్లి గ్రామపంచాయతీ సమీపంలో బోస్కో సేవ కేంద్రం సహకారంతో నీడ్స్ మంచి పరిసరాల విద్యా అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మహిళాభివృద్ధి - మహిళా సాధికారత అంశంపై సోమవారం రోజున అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నీడ్స్ మంచి పరిసరాల విద్య అభివృద్ధి సంస్థ అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం మాట్లాడుతూ సాధికారత అనేది మహిళా సాధికారతకు ఎదురవుతున్న ప్రధాన సవాళ్లు లింగ వివక్షత, భద్రతరాహిత్యం, ఆర్థిక అసమానతలు,నాణ్యమైన విద్య,ఆరోగ్యానికి దూరంగా ఉండడం మరియు సామాజిక నిబంధనలు శారీరక హింస నిర్ణయాధికారం లేకపోవడం వివక్షతతో మహిళల ప్రగతిని అడ్డుకుంటున్నారని అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ కోఆర్డినేటర్ ఎ.శిరీష,పి.జ్యోతి,పి. బుచ్చన్న,కె.ఎల్లమ్మ,పి. సంధ్యారాణి,మహేశ్వరి,డి శ్రీలత, సైదమ్మ ,కె.మంజుల,తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా అరైవ్ -అలైవ్



### రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరు పాటించాలి...

### డి.ఎస్.పి పటోళ్ల మధుసూదన్ రెడ్డి సీఐ జి.మన్మధ కుమార్

**చౌటుప్పల్, ఏప్రిల్ 13, క్రైమ్ మిర్రర్:** రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరు కచ్చితంగా పాటించి సురక్షిత జీవితాన్ని గడపాలని డిఎస్పి పటోళ్ల మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా, ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్ - అలైవ్ క్యాంపైన్ -2026 కార్యక్రమంలో భాగంగా చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 26 గ్రామపంచాయతీలతో పాటు చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 20 వార్డులలో రోడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఎస్పీ పి మధుసూదన్ రెడ్డి, సీఐ మన్మధ కుమార్, ట్రాఫిక్ సిఐ విజయమోహన్, ఎస్సైలు , పోలీసు సిబ్బంది పాల్గొని ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ జి.మన్మధ కుమార్ మాట్లాడుతూ.. ఒక్క కమిటీలో మినిమం ఎనిమిది మంది ఉంటారని,అందులో కమిటీ చైర్మన్, ముగ్గురు మహిళలు,కొంతమంది యూత్ సభ్యులు, గవర్నమెంట్ ఎంప్లాయ్, రిటైర్డ్ ఎంప్లాయ్ వంటి వారు సభ్యులుగా ఉండడం జరుగుతుందని తెలిపారు. సోమవారం మొదటి రోజులో భాగంగా రోడ్ సేఫ్టీ కమిటీలు వేసి రోడ్ సేఫ్టీ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ డి.ఎస్.పి పి మధుసూదన్ రెడ్డి,ఇన్స్పెక్టర్ జి . మన్మధ కుమార్, ఎస్సైలు కృష్ణ మాల్ , అజయ్ భార్గవ్, నర్సిరెడ్డి, పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## చెవెళ్ల మండలంలో నారాయణ్ దాస్ గూడలో ఇంటికి అగ్నిప్రమాదం -- తల్లి కూతురు మృతి ,





**క్రైమ్ మిర్రర్ చేవెళ్ల:** రంగారెడ్డి జిల్లా చెవెళ్ల మండలంలోని నారాయణదాస్‌గూడ గ్రామంలో సోమవారం తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో అగ్నిప్రమాదం సంభవించింది. గ్రామానికి చెందిన శ్రీనివాస్ (45) నివాసంలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది.20 సంవత్సరాల క్రితం నిర్మించిన పెంకుట్టిలులో నివసిస్తున్నారు ఇంటి పైకాప్పుపై పాలితిన్ కవర్ కప్పి ఉంచారు. ఇంటిలో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఇంటిలో లావణ్య (40), కుమార్తె ప్రార్థన (పావని) (13) తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే గమనించిన చుట్టుపక్క వాళ్ళు వచ్చి బయటికి తీయడంతో అప్పటికే పూర్తిస్థాయిలో కాలిపోయిన శరీరాలతో పావని మరియు లావణ్యను బయటకు తీసి అంబులెన్సులో చేవెళ్లలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని ఉస్మానియా హాస్పిటల్ కి తరలించారు.ఉదయం 9:30 నిముషాలకు తల్లి లావణ్య మృతి చెందాగా సాయంత్రం 4 గంటల ప్రాంతంలో కూతురు ప్రార్థన మృతి చెందినట్లు ఉస్మానియాలో హాస్పిటల్ వైద్యులు ధ్రువీకరించారు. మృతి చెందిన ప్రార్థన కందవాడ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 8వ తరగతి చదువుతుందిఈ యొక్క అగ్ని ప్రమాదానికి కారణం అన్మాదాస్పదంగా ఉన్నట్లు తెలుస్తుంది. ఈ విషయం పై లావణ్య తండ్రి తన అల్లుడిపై కేసు నమోదు చేయడం జరిగింది.

## హైదర్‌గూడలో న్యాయం కోసం పోరాటం రైతుల దీక్ష

### హాజరైన చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి




గండిపేట(క్రైం మిర్రర్): హైదర్‌గూడలో న్యాయం కోసం పోరాటం పేరుతో మూసీనది వెంట భూములు కోల్పోతున్న రైతులు దీక్ష చేపట్టారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టు కారణంగా తమ భూములు కోల్పోతున్నామని ఆరోపిస్తూ మూసీ రివర్ బాధితులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ ప్రాజెక్టు కింద మొత్తం 68 కుటుంబాలకు చెందిన సుమారు 32 ఎకరాల భూములు ప్రభావితమవుతున్నాయని రైతులు తెలిపారు. తగిన నష్టపరిహారం లేకుండా భూములను స్వాధీనం చేసుకోవడం అన్యాయమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీక్షకు చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి హాజరై రైతులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల భూములను తీసుకుని పెద్దలకు కట్టబెట్టే విధానాన్ని అనుసరిస్తోందని విమర్శించారు. మహారాష్ట్రలో మార్కెట్ విలువకు నాలుగు రెట్లు నష్టపరిహారం ఇస్తుంటే, తెలంగాణలో మాత్రం కోట్ల విలువైన భూములకు తక్కువ మొత్తాన్ని ఇస్తున్నారని ఆరోపించారు. రోడ్ల అభివృద్ధి వంటి ప్రజా అవసరాల కోసం భూములు తీసుకోవడంపై అభ్యంతరం లేదని, కానీ రైతుల భూములను ఇతర ప్రయోజనాల కోసం వినియోగించడం సమంజసం కాదన్నారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టు పేరుతో భూములు తీసుకుంటే, నిజమైన అభివృద్ధి హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టులో కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యం ఉంటే దానిని అడ్డుకుంటామని హెచ్చరించారు. అలాగే డిఫెన్స్ భూములను సైతం స్వాధీనం చేసుకునే ప్రయత్నాలను వ్యతిరేకిస్తామని తెలిపారు. రాజేంద్రనగర్ మండలంలో భూమికి భూమి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా, భూములు కోల్పోతున్న రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, తమకు న్యాయం జరగకపోతే తీవ్ర పరిణామాలు చోటుచేసుకుంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్, రాజ మల్లయ్య, పెంటారెడ్డి, కొమురయ్య, నరసింహ, మల్లారెడ్డి, మహేందర్ రెడ్డి, యాదవ రెడ్డి, హనుమంత్ రెడ్డి, శేఖర్ రెడ్డి, సులిగే వెంకటేష్, సులిగా పెంటయ్య, అశోక్, నరసింహ, శంకర్, ఐలయ్య, విట్టల్ కుమార్, విజయ్, వెంకటేష్, వెంకట్ రెడ్డి, శశికాంత్, శర్మ, చిన్న,తదితరులు పాల్గొన్నారు....



## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ నర్రాముల రామలింగయ్య యాదవ్

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 13:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పుల్లాయిగూడెం గ్రామంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ నర్రాముల రామలింగయ్య యాదవ్ సోమవారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నష్టం వచ్చేలా కాకుండా, లాభాలు వచ్చేలా దానికి అనుగుణంగా అధికారులు రైతులను సమన్వయం చేసుకోవాలని రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని తెలిపారు. అనంతరం ఎండాకాలంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని, గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించే ఉద్దేశంతో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివెంద్రాన్ని గ్రామ సర్పంచ్ ప్రారంభించారు. ఎండల తీవ్రతను తగ్గించుకోవడానికి, ప్రజలకు తాగునీరు సులభంగా అందుబాటులో ఉండేలా ఈ సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో క్రాంతి కుమార్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, పిఎసిఎస్ సి ఓ కిరణ్ కుమార్ రెడ్డి,ఉప సర్పంచ్ తండ రమేష్,వార్డు సభ్యులు సత్తయ్య, సుహాసిని,పుష్పమ్మ, గ్రామస్థులు పుట్ట నర్సిరెడ్డి,శంకర్ రెడ్డి, విష్ణు,యాదగిరి,శంకర్ రెడ్డి, సోమిరెడ్డి,నవీన్,రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సోలిపురం బుచ్చిరెడ్డి మృతదేహానికి నివాళులు



**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 13:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని ఇంద్రారెడ్డి కాలనిలో నివాసం ఉండే సోలిపురం బుచ్చి రెడ్డి ఆదివారం రోజు సాయంత్రం గుండె పోటుతో మృతి చెందారు.సోమవారం రోజున బుచ్చిరెడ్డి మృతదేహానికి పలువురు ప్రముఖులు హాజరై ఘనంగా నివాళులు అర్పించారు.

## ఇంటర్మీడియట్ ఫలితాలలో టైమ్స్ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

### విద్యార్థులను అభినందించిన కళాశాల కరెస్పాండెంట్ అవినాష్ రాయ్,ప్రిన్సిపల్ బోటనీ వెంకన్న




**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 13:** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో టైమ్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు అన్ని విభాగాలలో జిల్లా మరియు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారని కళాశాల కరస్పాండెంట్ అవినాష్ రాయ్,ప్రిన్సిపల్ బోటనీ వెంకన్న తెలిపారు.ఈ సందర్భంగా కళాశాలలో అభినందన సభ కార్యక్రమం ఏర్పాటు చేసి జిల్లా రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు మెమెంటో అందజేసి శాలువాతో సత్కరించి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ర్యాంకులు సాధించిన వారిలో ఫస్ట్ ఇయర్ టాపర్స్ ఎంపీసీ సామియా మహావీన్ 466/470;బైపీసీ మచ్చ లక్ష్మీ ప్రణవి 436/440;సీఈసీ బల్లి సాత్విక్ 487/500; సెకండ్ ఇయర్ టాపర్స్ ఎంపీసీ వంగా లిఖిత 991/1000; బైపీసీ ముస్కాన్ అఫ్రీన్ 990/1000; సీఈ సి రత్నపురం వందన శ్రీ 982/1000 ఈ సందర్భంగా మాట్లాడుతూ ర్యాంకులు సాధించడంలో ప్రధాన పాత్ర పోషించిన ఉపాధ్యాయ బృందానికి మరియు తల్లిదండ్రులకు కళాశాల తరపున కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు ఒక ప్రణాళిక పద్ధతిలో చదవాలని పేర్కొన్నారు. విద్యార్థులు తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం గోవిందరాజుల గోవింద్, గణేష్, సత్యనారాయణ, ప్రదీప్ చంద్ర, శిరీష,నికిత, చంద్రశేఖర్,నిషాత్, ఆంజనేయులు,అంజి,భవాని, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.